

ప్రశ్నించేందుకు మేమూ సిద్ధమే!

హామీలు గుర్తున్నాయా.. జగనన్నా..?

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికార వైసీపీ రాయలసీమ స్థాయి సిద్ధం సభను రాప్తాడులో ఆదివారం నిర్వహిస్తోంది. సీఎం జగన్ ఈ సభకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా ప్రజానీకం సీఎం జగన్‌కు అనేక ప్రశ్నలు వేస్తోంది. ప్రతిపక్ష నేత హోదాలో పాదయాత్ర, ముఖ్యమంత్రి హోదాలో జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని నిలదీస్తోంది. మీతో ఎందుకు నడవాలి..? ఏం అభివృద్ధి చేశారు..? బటన్ నొక్కితే కరువు జిల్లా ప్రజల జీవితాలు బాగుపడినట్లా..? అని ప్రశ్నిస్తున్నారు. సాగునీరు, పెండింగ్ ప్రాజెక్టులు, పరిశ్రమలు, జాబ్ క్యాలెండర్.. ఇలా అనేక అంశాలలలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. 'మద్యపాన నిషేధం అమలు చేయనిదే ఓటు అడగనంటివి కదా..? మరి ఇప్పుడెలా ఓటు అడుగుతావు జగనన్నా..?' అని మహిళలు నిలదీస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి, అనంతపురం

ఉమ్మడి జిల్లాకు ఏం చేశారో చెప్పండి

ఒక్క పరిశ్రమను తెచ్చారా..?

జాబ్ క్యాలెండర్ విడుదల చేశారా..?

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేశారా..?

మద్యపాన నిషేధంపై మాట తప్పలేదా..?

సీఎం జగన్‌కు అనంత ప్రజల సూటి ప్రశ్నలు

● ఉమ్మడి జిల్లాకు సాగు, తాగునీరందించే హెచ్ఎల్సీ ఆధునికీకరణ పనులను ఐదేళ్లలో చేపట్టలేకపోయారు. ఐదేళ్లలో గంప మట్టి తీయలేదు.



● 2022 అక్టోబరులో కురిసిన వర్షాలకు అనంతపురం నగరంతో పాటు పరిసర ప్రాంతాలు జల దిగ్బంధమయ్యాయి. వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముంపు సమస్య పునరావృతం కాకుండా మురుగునీటి కాలువలకు సైడ్ వాల్స్ ఏర్పాటు చేస్తామని, వంతెనలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ అతీగతీ లేదు.



బటన్ నొక్కితే మారిపోయాయా..?

బటన్ నొక్కి.. ప్రజల జీవితాలు మారిపోయాయని వైసీపీ ప్రభుత్వం భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. వ్యవసాయమే ఇక్కడి ప్రజల జీవనాధారం. అలాంటి రైతాంగానికి సాగునీరు అందించేందుకు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సింది. కానీ ప్రభుత్వం విస్మరించింది. 'నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ' అని గొప్పలు చెప్పుకోవడంతోనే సరిపెడుతున్నారు. ఆ వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు ఇచ్చింది లేదు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా అలంకారప్రాయంగా మార్చారు. రాజకీయ నిరుద్యోగులకు కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ పోస్టులు భర్తీ ఉద్యోగాలు కల్పించారని ఆ సామాజికవర్గం జనం విమర్శిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు మంజూరు చేయకపోవడం ఆ వర్గాలకు శాపంగా మారింది. నవరత్నాల రూపంలో అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలూ గత ప్రభుత్వాలు ఇచ్చినవే కదా అని ప్రశ్నిస్తున్నారు. టీడీపీ హయాంలో కియ, దాని అనుబంధ పరిశ్రమలు వచ్చాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా 20వేల మందికి ఉపాధి లభిస్తోంది. వైసీపీ హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. ఏ ఒక్కరికీ ఉద్యోగాలు ఇవ్వలేదు అని జిల్లా జనం మండిపడుతున్నారు. రైతులకు పెట్టుబడిసాయం కింద కేంద్ర ప్రభుత్వం వాటాతో కలిపి ఇచ్చే లబ్ధి మినహా.. ఏం చేశారని నిలదీస్తున్నారు.

హామీలు గుర్తున్నాయా..?

● జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరందించేందుకు రూ.986 కోట్లతో పనులు చేపట్టారు. కాలువల తవ్వకాలకు 1400 ఎకరాలు అవసరం. ఇందులో 500 ఎకరాలకు రూ.200 కోట్లు వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు పరిహారం అందలేదు.



● భైరవాన్‌తిప్ప ప్రాజెక్టుకు కృష్ణాజలాలను మళ్లిస్తామని హామీ ఇచ్చారు. నేటికి పనులు ప్రారంభం కాలేదు. ఆ ప్రాజెక్టు పూర్తయితే రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో 12 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. హామీ నెరవేరలేదు.



● బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు వద్ద 4 టీఎంసీల సామర్థ్యంతో టీడీపీ హయాంలో చేపట్టిన నేమకల్లు అంజనేయస్వామి బాలెన్సింగ్ రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామంటిరి. ఆ ఊసే లేదు. ఆ ప్రాజెక్టు పూర్తయి ఉంటే బొమ్మనహాల్, కణేకల్లు, డి.హీరేహాళ్ మండలాల్లోని ఆయకట్టు భూములకు సాగునీరు అందేది. ఆ ప్రాంత ప్రజలకు తాగునీరు అందేది.

● కణేకల్లు, బొమ్మనహాళ్, డి.హీరేహాళ్, ఉరవకొండ, విడపనకల్లు మండలాల్లోని మల్లికేతి, దర్గాహోన్నూరు, కణేకల్లు ట్యాంకు, నెరిమెట్ల, మీనహళ్లి వద్ద హెచ్చెల్సీపై వంతెనలు కూలిపోయాయి. రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత వరకూ ఆ పనులు చేపట్టలేదు.

● చాగల్లు రిజర్వాయర్ నిర్మాణంతో ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి గ్రామాలు మునిగిపోయాయి. ఉల్లికంటిపల్లి ప్రజలకు పరిహారం కింద కొంత సొమ్ము మాత్రమే చెల్లించారు. కొత్తగా ఊరు ఏర్పాటు చేసి, ఇళ్ల నిర్మాణం చేపట్టారు. కానీ గృహ నిర్మాణాలకు ఇప్పటివరకూ నిధులివ్వలేదు. ఉల్లికల్లులో అభివృద్ధి పనులను నిలిపివేశారు. ఇప్పటి వరకూ గ్రామ ప్రజలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఊరు వదల్లేక, అక్కడే ఉండలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు.

● శింగనమల నియోజకవర్గంలో ఉద్యాన పంటలు పండించే రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గిట్టుబాటు ధర అందిస్తామని రైతులను నమ్మించారు. ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు.

● హంద్రీనీవా ఉపకాలువల ద్వారా ఉరవకొండ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ప్రతిపక్ష నేత హోదాలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేశారు. ఐదేళ్లు గడుస్తున్నా ఒక్క ఉపకాలువ నిర్మాణాన్ని పూర్తి చేయలేదు.

● హంద్రీనీవా ఎత్తిపోతల పథకం ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలోని చెరువులను నింపి, ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తామని పాదయాత్ర సమయంలో, నల్లమాడ బహిరంగ సభలో హామీ ఇచ్చారు. నేటికీ కార్యరూపం దాల్చలేదు. టెండర్ ప్రక్రియకే పరిమితమైంది.

● పుట్టపర్తిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చారు. నేటికీ అడుగు ముందుకు పడలేదు.

● 2019 ఎన్నికల ప్రచారంలో హిందూపురం అంబేడ్కర్ కూడలిలో పట్టు రైతులు, పట్టు రీలర్లకు ప్రోత్సాహక మొత్తాన్ని కిలో రూ.50 నుంచి రూ.100కు పెంచుతామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకూ పెంచింది లేదు. రైతులకు ప్రోత్సాహక బకాయిలు అందించలేదు. రూ.50 కోట్ల మేర పట్టు రైతులకు బకాయి చెల్లించాల్సి ఉంది.

● ధర్మవరంలో తయారైన పట్టుచీరలకు ఈ-కామర్స్ ద్వారా ఆన్‌లైన్‌లో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. 2019 డిసెంబరు 21న మీ పుట్టిన రోజు సందర్భంగా ధర్మవరంలో నిర్వహించిన చేనేత సభలో ఈ హామీ ఇచ్చారు. ఇంత వరకూ నెరవేరలేదు.



● మడకశిర నియోజకవర్గంలోని 127 చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణాజలాలు అందిస్తామని 2019లో హామీ ఇచ్చారు. ఇంత వరకూ మడకశిర చెరువుకు తప్ప... ఇతర మండలాలకు కృష్ణాజలాలు అందించలేదు. 2023 అక్టోబరు 4న రూ.250 కోట్లతో ఎవరెస్ట్ స్టీమ్ బిల్డింగ్ ప్రైవేట్ కంపెనీ నిర్మాణానికి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇంత వరకూ దాని ఊసులేదు.

● చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి సమీపంలో మూడు రిజర్వాయర్లకు 2020 డిసెంబరు 9న వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రిజర్వాయర్లకు భూములు సేకరించే పనులు ప్రారంభం కాలేదు. దేవరకొండ జలాశయ నిర్మాణం పూర్తి చేసి, పిల్లకాలువల ద్వారా చెన్నేకొత్తపల్లి మండల వ్యాప్తంగా 25 వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని ఇచ్చిన హామీ బుట్టదాఖలైంది.

నమ్మక ద్రోహి జగన్ : కాలవ



అనంతపురం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): సాగునీటి ప్రాజెక్టుల పనులను ఎక్కడికక్కడ నిలిపివేసి, రాయలసీమ ప్రజల గొంతు కోసిన నమ్మక ద్రోహి జగన్ అని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. ఏ మొహం పెట్టుకొని సిద్ధం సభకు వస్తున్నారని జగన్‌ను శనివారం ప్రశ్నించారు. సిద్ధం సభ పేరిట ప్రభుత్వ యంత్రాంగం అరాచకం సృష్టిస్తోందని అన్నారు. బెంగళూరు-హైదరాబాద్ నగరాల మధ్య సరుకు రవాణా వాహనాలను వందల కి.మీ. చుట్టొచ్చేలా ట్రాఫిక్ మళ్లించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సభ కోసం ఇలా ట్రాఫిక్ మళ్లింపు మునుపెన్నడూ జరగలేదని అన్నారు. రాయలసీమ జిల్లాల నుంచి ఆర్టీసీ, ప్రైవేట్ స్కూళ్ల బస్సులను ఒక రోజు ముందే సమీకరించడం వల్ల ప్రయాణికులు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు దొరికే ఆదివారం ఆర్టీసీ బస్సులను సమీకరించడం ఏమిటని ప్రశ్నించారు. జగన్ స్వార్థ రాజకీయాలకోసం అధికారులు వారి హోదాలను దుర్వినియోగం చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఐదేళ్లుగా హంద్రీనీవా పనులను అటకెక్కించానని చెప్పడానికి రాయలసీమకు వస్తున్నారా అని జగన్‌ను నిలదీశారు. జీడిపల్లి, బీటీపీ, పేరూరు, తుంగభద్ర ఎగువ కాలువ ఆధునికీకరణ పనులు, ఉంతకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఉరవకొండలో 50 వేల ఎకరాలకు సాగునీరిచ్చే సామూహిక బిందుసేద్యం పథకం.. ఇలా అన్నింటినీ మూలనపడేసి, జిల్లా రైతుల భవిష్యత్తును నాశనం చేశానని చెబుతారా అని సీఎంను ప్రశ్నించారు. జిల్లాలో అడుగుపెట్టే అర్హత జగన్‌కు లేదని అన్నారు.

జగనన్నా.. ఇసుక ఇప్పించు..

జిల్లా వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత ఏర్పడింది. దాదాపు రెండు నెలల నుంచి ఇళ్లకు ప్రభుత్వం ఇసుక సరఫరా చేయకపోవడంతో ఇళ్ల నిర్మాణం పడకేసింది. త్వరలో ఎన్నికల ప్రక్రియ కూడా ఉండటంతో ప్రభుత్వం, అధికారులు సైతం ఇళ్ల నిర్మాణంపై దృష్టి పెట్టడం లేదు. ఈ నేపథ్యంలో ఇంకెప్పటికి సొంతింటి కల నెరవేరుతోందోననే ఆందోళన లబ్ధిదారుల్లో మొదలైంది. - అనంతపురం సిటీ



జగనన్న కాలనీలకు ఇసుక కొరత..!



నగర శివారులోని జగనన్న లేఅవుట్ ఇలా...

రెండు నెలలుగా ఆగిన సరఫరా

జగనన్న కాలనీలు, ఆప్షన్-3 ఇళ్లకు అదే దుస్థితి

అవస్థల్లో బాధిత లబ్ధిదారులు

పడకేసిన ఇళ్ల నిర్మాణం

● ఇళ్ల నిర్మాణాల పరిస్థితి ఇలా...

జిల్లాలో మంజూరైన ఇళ్ల సంఖ్య	: 70,860
పూర్తయిన ఇళ్ల సంఖ్య	: 24,936
అసలు ప్రారంభమేకాని ఇళ్ల సంఖ్య	: 6522
నిర్మాణంలో ఉన్న ఇళ్ల సంఖ్య	: 39,402

● ఆప్షన్-3 ఇళ్ల పరంగా....

మంజూరైన ఇళ్ల సంఖ్య	: 14,083
పూర్తయిన ఇళ్ల సంఖ్య	: 3384
వివిధ దశలలో ఉన్న ఇళ్ల సంఖ్య	: 11,419

రెండు నెలలుగా....

వైసీపీ అధికారంలోకి రాగానే ఎంతో ఆర్భాటంగా జిల్లా వ్యాప్తంగా 70,860 ఇళ్లను మంజూరు చేసింది. కానీ ఆశించిన స్థాయిలో ఎక్కడా ఇళ్ల నిర్మాణం జరగలేదు. ఇళ్ల నిర్మాణం స్తంభించింది. జగనన్న కాలనీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వమే ఇళ్లు కట్టించే ఇచ్చే ఆప్షన్-3 పరిస్థితి కూడా అంతే. సకాలంలో బిల్లులు చేయకపోవడంతో పాటు ఇసుక, సిమెంట్ తదితర సామగ్రి సరఫరా చేయకపోవడంతో ఇళ్ల నిర్మాణం పడకేసింది. 70,860 ఇళ్లను మంజూరు చేసి ఐదేళ్లు కావస్తున్నా.. 24936 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. వీటిలో ఇప్పటికి 6522 ఇళ్లు అసలు ఏమాత్రం ప్రారంభం కాలేదు. మిగిలిన 39,402 ఇళ్లు మాత్రం వివిధ దశల లో నిర్మాణాలలో ఉన్నట్లు ఆశాఖ అధికారుల లెక్కలు చెప్తున్నాయి. వీటిలో కూడా పునాదుల్లోనే ఎక్కువ శాతం ఇళ్లు ఆగిపోయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గత రెండు నెలలుగా ఇసుక సరఫరా లేకపోవడంతో ఇళ్ల నిర్మాణం పూర్తిగా స్తంభించింది. ప్రధానంగా గుంతకల్లు, గుత్తి, ఉరవకొండ, రాప్తాడు, రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో ఇసుక కొరత ఎక్కువగా ఉందని తెలిసింది. అధికారులు, ప్రభుత్వం ఈ సమస్యలను అస్సలు పట్టించుకోవడం లేదు.

జగనన్న కాలనీలు, ఆప్షన్-3 ఇళ్లదీ అదే దుస్థితి...

జిల్లాలో 422 జగనన్న లేఅవుట్స్‌లోని 42,570 ఇళ్లతో పాటు ఆప్షన్-3 కింద ప్రకటించిన 14803 ఇళ్ల నిర్మాణంపై కూడా ఇసుక ప్రభావం తీవ్రంగా పడినట్లైంది. దీంతో ఈ ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగకుండా ఉన్నాయి. రీచ్‌లలో అక్కడక్కడ దొరికే ఇసుకతోనే నామమాత్రపు పనులతో అధికార యంత్రాంగం, కాంట్రాక్టర్లు నిర్మాణాలను మమ అనిపించేస్తున్నారని సమా చారం. 80 శాతం లేఅవుట్స్‌లో ఇళ్ల నిర్మాణం పూర్తిగా ఆగిపోయిందని ఆశాఖ వర్గాల నుంచి తెలిసింది.

అవస్థల్లో లబ్ధిదారులు...

సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం అందించే రూ. 1.80లక్షలు ఏమాత్రం సరిపోకపోయినా అప్పులు చేసి మరీ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారు. ఇసుక సకాలంలో అందక, బయట మార్కెట్‌లో అధిక ధరలు చెల్లించి ఇళ్ల నిర్మాణం చేయలేక మిన్నకుండిపోతున్నారు. సిమెంట్ కూడా అరకొరగా అందజేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మొత్తంగా ఇసుక సరపరా లేకపోవడంతో ఇళ్ల నిర్మాణం ఎక్కడిక్కడ ఆగిపోయినట్లైంది.

రెండు నెలలుగా ఎదురుచూస్తున్నాం

మాది అనంతపురం రూరల్ మండలం. నేను నా భర్త కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాం. ప్రభుత్వం మాకు ఇల్లు మంజూరు చేయడంతో మాకున్న స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాం. 70 శాతం పనులు పూర్తయ్యాయి. మాకు ఇసుక అవసరం చాలా ఉంది. అధికారులను అడిగితే అదిగో.. ఇదిగో అంటున్నారు. రెండు నెలలు గడిచిపోయింది. ఏమాత్రం పట్టించుకోవడం లేదు. బయట మార్కెట్‌లో ఇసుక కొనాలంటే.. అధిక ధరలు చెప్తున్నారు. చేసేదీ లేక ఇంటి నిర్మాణం చేయకుండా ఆగిపోయాం. - మహాలక్ష్మి

సిమెంట్, బిల్లు రాలేదు

ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయడంతో ఎంతో సంతోషంగా ఇల్లు కట్టుకున్నాం. మాకు ఇప్పటికి 30 ప్యాకెట్ల సిమెంట్, రూ. 35 వేలు బిల్లులు రావాల్సింది. అధికారులను అడిగితే ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అప్పులు చేసి ఇల్లు నిర్మించాం. వడ్డీలు చెల్లించాలంటే ఇబ్బందిగా ఉంది.

- భారతి

ఇసుక కొరత వాస్తవమే



జిల్లాలో ఇసుక కొరత వాస్తవమే. ఆ దిశగా ప్రభుత్వానికి నివేదించాం. ఇసుక కాంట్రాక్టు ఇటీవల ముగియడంతోనే సమస్య ఏర్పడింది. త్వరలోనే పరిష్కారమవుతుంది. జగనన్న కాలనీలు.. ఆప్షన్-3 ఇళ్లకు అరకొరగా సరఫరా చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.

- నరసింహారెడ్డి, జిల్లా గృహ నిర్మాణశాఖ ఇన్‌చార్జి పీడీ



ఉరవకొండలో స్వయం సహాయక మహిళా సంఘాలకు ఆసరా చెక్ పంపిణీ చేస్తున్న సీఎం జగన్ (ఫైల్)

ఎన్నికలకు ముడిపెడుతున్న వైనం


ఎమ్మెల్యేల మీటింగ్‌లు జరిగితేనే జమ

బహిరంగంగా చెప్పేందుకు జంకుతున్న బాధితులు

ఇంకా ఎన్నాళ్లకో..!



బటన్ నొక్కి 25 రోజులు గడిచినా అందని 'ఆసరా' సొమ్ము



అనంతపురం క్లాక్‌టవర్, ఫిబ్రవరి 17: ఆసరా సొమ్ము విడుదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బటన్ నొక్కి 25 రోజులు గడిచినా మహిళా సంఘాల ఖాతాలకు ఆ డబ్బు జమకాలేదు. గత నెల 23న ఆసరా సొమ్ము విడుదలకు సీఎం బటన్ నొక్కారు. ఇప్పటి వరకు 10శాతం మంది మహిళలకు కూడా ఆసరా సొమ్ము పడలేదని సమాచారం. ఎమ్మెల్యేల మీటింగ్‌లు పెడితేనే సొమ్ము జమచేస్తామంటూ ప్రభుత్వం పరోక్షంగా ఓట్ల రాజకీయానికి తెర తీసిందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిధుల కొరతను సాకుగా చూపుతూ ప్రభుత్వం చెల్లింపులు ఆలస్యం చేస్తోందని తెలుస్తోంది. జిల్లాలోని మొత్తం 35వేల స్వయం సహాయక సంఘాలలో 3.5లక్షల మంది సభ్యులున్నారు. అయితే 31వేల సంఘాలలోని 3లక్షల మంది సభ్యులను మాత్రమే ఆసరా సొమ్ముకు అర్హులుగా ప్రభుత్వం గుర్తించింది. వీరికి రూ.236కోట్లు నిధులు కేటాయించారు.

నాలుగో విడత చెల్లింపుల్లో గందరగోళం...

నాలుగో విడత ఆసరా సొమ్ము చెల్లింపుల్లో గందరగోళం నెలకొంది. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో నాలుగో విడత స్వయం సహాయక మహిళా సంఘాలకు ఆసరా కింద నిధులు చెల్లించారు. తక్కువ మంది అర్హులైన సభ్యులు మాత్రమే ఆసరా లబ్ధి పొందారు. మిగిలిన వారికి వివిధ రకాల కారణాలతో నిలిపివేశారు. జాబితాలో అర్హత సాధించుకున్నా, అర్హులైన సభ్యులకు సొమ్ము బ్యాంకు అకౌంట్లలో పడకున్నా విషయాన్ని బహిరంగంగా చెప్పుకోవడానికి బాధితులు జంకుతున్నారు. బయటకు చెబితే ఇతర సంక్షేమ పథకాలను నిలిపివేస్తామంటూ అధికారపార్టీ నాయకులు హెచ్చరిస్తుండడం గమనార్హం. 2020 సెప్టెంబరులో జిల్లాలో 31వేల సంఘాల్లోని 3.5లక్షల మందికి రూ.235.86కోట్లు, 2021 అక్టోబరులో 31270 సంఘాలలోని 3.5లక్షల మంది సభ్యులకు రూ.237.96కోట్లు చెల్లించారు. 2022 అక్టోబరులో చెల్లించాల్సిన ఆసరా సొమ్మును 2023 మార్చిలో ఆలస్యంగా 31229 సంఘాలల్లోని 3.5లక్షల మంది సభ్యులకు రూ.236.66 కోట్లు నాలుగో విడత ఆసరా సొమ్మును విడుదల చేశారు. ఈ ఏడాదికి సంబంధించి గత నెల 23న ఉరవకొండలో సీఎం జగన్ చేతుల మీదుగా 30వేల సంఘాలలోని 3లక్షల మంది సభ్యులకు గాను రూ.236 కోట్ల నిధుల చెల్లింపునకు బటన్ నొక్కారు.

కొందరికేనా...ఆసరా

అర్హత ఉన్నా అధికమంది స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులను వైఎస్సార్ ఆసరా పథకానికి అనర్హులుగా గుర్తించారు. జిల్లాలో 35వేల సంఘాలలో 3.5లక్షల మంది మహిళా సభ్యురాళ్లు ఉన్నారు. అయితే ఇందులో 30వేల సంఘాలలోని 3లక్షల మందిని మాత్రమే వైఎస్సార్ ఆసరా సొమ్ము చెల్లింపు జాబితాలో చేర్చారు. ఇదేమిటని బాధితులు అడిగితే అది అంతే అని ఏవేవో కారణాలు ఉండొచ్చని డీఆర్‌డీఏ-వైకేపీ అధికారులు చెప్పుకొస్తుండటం గమనార్హం.

అర్హులందరికీ వైఎస్సార్ ఆసరా సొమ్ము చెల్లింపులు

అర్హులైన స్వయం సహాయక సంఘాల మహిళలందరికీ వైఎస్సార్ ఆసరా పథకం సొమ్ము చెల్లింపులు చేస్తాం. పలు సమస్యలతో సొమ్ము బ్యాంకు ఖాతాలో జమకాని పక్షంలో అటువంటి వారికి వారం పదిరోజుల్లో చెల్లిస్తాం. సీఎం జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి వైఎస్సార్ ఆసరా సొమ్మును విడుదల చేశారు. నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమచేస్తారు. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

- నరసింహారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ

■ ఫైళ్ల నిర్వహణలో సమస్యలు

ఉద్యోగుల్లో అసహనం

సెలవు కావాలన్నా ఇబ్బందులు.. జడ్పీలో ఆందోళనకు సిద్ధమైన ఉద్యోగులు.. సీఈఓ, చైర్ పర్సన్‌ను కలిసిన అధికారులు

అనంతపురం విద్య, ఫిబ్రవరి 17: జడ్పీలో ఉద్యోగులు ఉన్నతాధికారుల వైఖరిపై తిరుబాటుకు సిద్ధమయ్యారు. కార్యాలయంలో ఫైళ్ల ప్రాసెస్ తీరు, సెలవుల మంజూరులో తీవ్ర జాప్యంపై ఉద్యోగులు అసంతృప్తికి వెళ్లగక్కారు. సుమారు 60 మంది ఉద్యోగులు ఏకమయ్యారు. ఉన్నతాధికారుల వైఖరి బాగోలేదని సంతకాలు చేసిన లేఖతో జడ్పీ సీఈఓను కలిసేందుకు ప్రయత్నించారు. ఆ తర్వాత జడ్పీ చైర్‌పర్సన్‌ను కలసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. జడ్పీలో శనివారం చోటుచేసుకున్న ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలంగా జడ్పీలో సాగుతున్న అడ్డగోలు పాలనపై 'షాడో పాలన' శీర్షిక శనివారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీంతో కొంత కాలంలో ఉద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తి ఒక్కసారిగా బయటపడింది. పలువురు ఏవోలు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు ఏకమయ్యారు. కార్యాలయం ఫైల్స్ నిర్వహణలో ఏ మాత్రం పద్ధతి పాటించడం లేదని, అత్యవసర, అనారోగ్య కారణాల వల్ల సెలవుపై వెళ్లాలన్నా అనేక ఇబ్బందులు ఎదురవున్నాయని వాపోయారు. సమస్యలపై ఒక లేఖను రాసుకుని మొదట డిప్యూటీ సీఈఓ లలితను కలిశారు. అనంతరం ఉద్యోగులంతా జడ్పీ సీఈఓ నిదియా దేవిని కలిసేందుకు వెళ్లారు. ఆమె అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లను మాత్రమే లోపలికి అనుమతించారు. దీంతో మహిళా ఉద్యోగులు, ఇతర ఉద్యోగులంతా సీఈఓ చాంబర్ బయటే వేచి ఉన్నారు. ఉద్యోగుల సెలవులు, ఇతర అంశాలపై ఏవోలు మాట్లాడే యత్నం చేసినట్లు తెలుస్తోంది. గతంలో మూడు రోజుల వరకూ సెలవుల మంజూరు డిప్యూటీ సీఈఓ పరిధిలో, అంతకంటే ఎక్కువైతే జడ్పీ సీఈఓ పరిధిలో ఉండేవని, ఇప్పుడు ఇబ్బందిపడుతున్నారని చెప్పినట్లు తెలిసింది. దీంతో 'నేను మీకు అందుబాటులోనే ఉన్నాను కాదా..? సెలవులు కూడా ఇస్తున్నాను. ఇలా రావాల్సిన అవసరం ఏముంది?' అని సీఈఓ ప్రశ్నించి, హెచ్చరించిపంపినట్లు సమాచారం. దీంతో ఏవోలు అసహనంతో బయటకొచ్చినట్లు తెలిసింది. ఆ తర్వాత ఏవోలు, ఇతర ఉద్యోగులంతా జడ్పీ చైర్‌పర్సన్ కలసి సమస్యలను విన్నవించారు. ఫైల్స్ విషయంలో పాలక వర్గం, సీఈఓ ఆదేశాలు భిన్నంగా ఉంటున్నాయని, ఎవరి మాట వినాల్లో తెలియక ఇబ్బంది పడుతున్నామని వాపోయినట్లు తెలుసింది. మహిళా ఉద్యోగులతో ఇటీవల రాత్రి 12 గంటల వరకూ పనిచేయించారని వాపోయినట్లు సమాచారం. ఇతర సమస్యలను కూడా వారు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సీఈఓను పిలిపించి మాట్లాడుతానని, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చైర్‌పర్సన్ ఉద్యోగులకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.



సీఈఓ చాంబర్ వద్ద వేచి ఉన్న ఉద్యోగులు

ఉద్యమాలను అణచాలని చూస్తే ఊరుకోం

● ప్రభుత్వానికి ఏపీ జేఏసీ హెచ్చరిక

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 17: అధికార బలంతో ఉద్యమాలను అణచాలని చూస్తే ఊరుకునేది లేదని ఏపీ జేఏసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో ఎన్జీఓ హోమ్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకూ శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. సమస్యలను పరిష్కరించాలని ఐదేళ్ల నుంచి కోరుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఏపీ జేఏసీ జిల్లా చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమం ఉధృతం కాకముందే సీపీఎస్‌ను రద్దు చేయాలని, 11వ పీఆర్సీ బకాయిలు చెల్లించాలని, 12వ పీఆర్సీ అమలు చేయాలని, డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. లేదంటే ఉద్యోగ, ఉపాధ్యాయుల సెగ తప్పదని హెచ్చరించారు. ఈ నెల 27లోపు ప్రభుత్వం ఏపీ జేఏసీతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలని అన్నారు. లేదంటే 27వ తేదీన చలో విజయవాడ చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ చంద్రమోహన్, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, యూటీఎఫ్ నాయకుడు లింగమయ్య, ఎస్టీయూ నాయకుడు సూర్యుడు, ది కమర్షియల్ టాక్స్ ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్‌బాబు, ఏపీ హెచ్ఈఓ, సీహెచ్ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్న, ఎన్‌హెచ్ఎం ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ నాయకులు రాఘవేంద్ర, హరి, ఆర్టీసీ ఎంప్లాయిస్ జిల్లా చైర్మన్ సూరిబాబు, ఏపీ ఎన్జీఓ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, మహిళా విభాగం చైర్‌పర్సన్ జమీలాబేగం తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఏపీ జేఏసీ నేతలు

నేడు అనంతలో వైసీపీ సిద్ధం సభ

అనంతపురం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): రాయలసీమ జిల్లాల 'సిద్ధం' బహిరంగ సభను వైసీపీ నాయకులు అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్నారు. వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్ ఈ సభకు హాజరుకానున్నారు. బహిరంగ సభ ఏర్పాట్లను ఆ పార్టీ ముఖ్యులు, అధికారులు పర్యవేక్షిస్తున్నారు. సభకు పెద్ద ఎత్తున జనాన్ని తరలించేందుకు వైసీపీ నాయకత్వం కంటే అధికారులే ఎక్కువగా శ్రమిస్తున్నారు.

జగన్ పర్యటన ఇలా..

సిద్ధం బహిరంగ సభకు హాజరయ్యేందుకుగానూ సీఎం జగన్ ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు తన నివాసం నుంచి బయలుదేరి 1.50 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి, 2.45 గంటలకు శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి 2.55 గంటలకు హెలిక్యాప్టర్‌లో బయలుదేరి 3.15 గంటలకు రాప్తాడులో సిద్ధం వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండ్ అవుతారు. 3.30 గంటల నుంచి 5 గంటల వరకూ సిద్ధం బహిరంగ సభలో పార్టీ శ్రేణులనుద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సాయంత్రం 5.15 గంటలకు హెలిక్యాప్టర్‌లో బయలుదేరి 5.35 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం బయలుదేరి వెళతారు.

రామగిరిలో జెండాల వివాదం


జెండాలను తొలగిస్తున్న దృశ్యం

రామగిరి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో కొద్ది రోజుల కిందట జయహో బీసీ సభ సందర్భంగా ఏర్పాటు చేసిన టీడీపీ జెండాలు, ఫ్లెక్సీలను శనివారం సాయంత్రం పోలీసులు, అధికారులు తొలగించేందుకు ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు అక్కడికి చేరుకుని వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. 60 కిలోమీటర్ల దూరంలో సీఎం సిద్ధం సభ జరుగుతుండగా ఇక్కడ టీడీపీ జెండా లను తొలగించే అవసరం ఏమిటని వారు ప్రశ్నించారు. సీఎం కార్యక్రమం జరుగుతున్నందున వైసీపీ నాయకులు కూడా తమ పార్టీ జెండాల, నాయకుల ఫ్లెక్సీలు కట్టుకోవాలని అంటున్నారని పోలీసులు వారికి తెలిపారు. అందుకే గొడవలు జరగకుండా ముందస్తుగా టీడీపీ జెండాలు, ఫ్లెక్సీలు తొలగిస్తున్నట్టు తెలిపారు. తాము ఎన్నో సార్లు ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్చ్‌పై వైసీపీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు ఇప్పుడు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని టీడీపీ నాయకులు మండిపడ్డారు. టీడీపీకి ఎంతో బలమైన రామగిరి మండలంలోనే అధికారులపై ఎమ్మెల్యే ఒత్తిడి తెచ్చి దౌర్జన్యం చేయిస్తున్నా రని మిగిలిన చోట్ల దౌర్జన్యాలు ఏవిధంగా ఉంటాయో అర్థం చేసుకోవాలన్నారు. త్వరలో ఎన్నికలు రాబోతున్నాయి కావున అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించా లని కోరారు. పోలీసులు టీడీపీ నాయకులకు సర్దిచెప్పి ప్రధాన రహదారిలో ఉన్న జెండాలను తొలగించారు. చెప్పినట్టు వినకపోతే మీపై కేసులు నమోదు చేయాల్సి వస్తోందని పోలీసులు బెదిరింపులు కూడా చేశారు.

రేపటి నుంచి ఇంటింటికీ సీపీఎం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 17: తమ పార్టీ చేపట్టే ఉద్యమాల కోసం ప్రజల నుంచి విరాళాలు సేకరించేందుకు ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు నగరంలో ఇంటింటికీ సీపీఎం కార్యక్రమం చేపట్టనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పేర్కొన్నారు. స్థానిక గణేనాయక్ భవన్‌లో ఇంటంటికీ సీపీఎం కార్యక్రమ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై నిజాయతీగా పనిచేయడం, ప్రజలిచ్చిన సొమ్మును వారికే వినియోగించడం సీపీఎం విధానమన్నారు. జిల్లాలో రైతు, వ్యవసాయ కూలీల సమస్యలపై సీపీఎం నిరంతరం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లప్ప, సావిత్రి, బాలరంగయ్య, నగర కార్యదర్శులు రామిరెడ్డి, ఆర్వి నాయుడు పాల్గొన్నారు.

ఇద్దరు డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 17: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురం జిల్లాలో పని చేస్తున్న ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వీరిలో సివిల్‌సప్లై డీఎంగా పనిచేస్తున్న జె.రవీంద్రను కడపజిల్లా స్పెషల్‌డిప్యూటీ కలెక్టరుగా, ఎఫ్ఎస్ఓగా కొనసాగుతున్న మరో స్పెషల్‌డిప్యూటీ కలెక్టరు నీలమయ్యను కడప జిల్లా పీబీసీకి బదిలీ చేసింది. చిత్తూరు జిల్లా నుంచి శంకరయ్యను అనంత జిల్లా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్(ఎఫ్ఎస్ఓ)గా నియమించారు.

నవ వధువు ఆత్మహత్య


లోడుగు గాయత్రి ఫైల్‌ఫొటో

గార్లదిన్నె, ఫిబ్రవరి 17: మండలంలోని మర్తాడు గ్రామంలో లోడుగు గాయత్రి (21)అనే నవ వధువు కడుపునొప్పి తాళలేక శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు... మర్తాడుకు చెందిన లోడుగు సుబ్బన్న, లక్ష్మీదేవి దంపతులు కుమార్తె గాయత్రికి వారం రోజుల కిందట పెద్దవడుగూరు మండలం కండ్లగూడురుకు చెందిన గణేష్‌తో వివాహమైంది. అయితే శుక్రవారం రాత్రి గాయత్రికి పుట్టింట్లోనే కడుపునొప్పి తీవ్రమైంది. ఆ నొప్పి భరించలేక ఊజీమాత్రలు మింగింది. కుటుంబ సభ్యులు 108 వాహనం ద్వారా అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. కాళ్ల పారాని ఆరకముందే కన్న బిడ్డ కాటికి చేరడంతో మృతురాలి తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోదించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

సీఎం సభకు బస్సులు.. ప్రయాణికుల పాట్లు

- బస్టాండ్లలోనే ప్రయాణికుల పడిగాపులు
- ఆర్టీసీ అధికారులను నిలదీసిన వైనం


ఆర్టీసీ బస్టాండులో బస్సు కోసం వెళ్తున్న ప్రయాణికులు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 17: జిల్లాలోని రాప్తాడులో జరుగుతున్న వైసీపీ సిద్ధం సభకు ఆర్టీసీ బస్సులను పంపడంతో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు శనివారం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 857 ఆర్టీసీ బస్సులుండగా 543 బస్సులను శనివారం మధ్యాహ్నం నుంచే సిద్ధం సభకు మళ్లించారు. దీంతో పాఠశాలలు, కాలేజీలనుంచి ఊళ్లకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగం ముగించుకుని ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, వ్యాపారులు మొదలుకొని వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే, వచ్చే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. బస్టాండ్ల లోనే గంటల తరబడి పడిగాపులు కాస్తూ అసహనానికి గురయ్యారు. ఒక దశలో బస్టాండులోని విచారణ కేంద్రంతోపాటు బస్టాండు మేనేజర్‌ను సైతం ముట్టడించి బస్సులు లేకుంటే తామెలా ఊళ్లకు వెళ్లాలని నిలదీశారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకే బస్సులను పంపాం, తామేమీ చేయలేమంటూ ఆర్టీసీ అధికారులు చేతులెత్తేశారు.

ఉరవకొండ: ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాప్తాడులో జరిగే సిద్ధం బహిరంగ సభకు బస్సులు అన్నీ వెళ్లడంతో ప్రయాణికులు బస్టాండ్‌లో బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించారు. డిపో పరిధిలో 52 బస్సులు ఉండగా 39 బస్సులు సీఎం పర్యటనకు వెళ్లాయి. గుంతకల్లు, రాయదుర్గం, అనంత పురం మార్గాల్లో కేవలం ఏడు బస్సులు మాత్రమే నడిచాయి. బళ్లారి మార్గంలో బస్సు సర్వీసులన్నీ రద్దు చేశారు. వేళకు బస్సులు లేక ఇబ్బందులు పడ్డారు.

మంత్రాలయం వెళ్లాలని వచ్చా



మంత్రాలయంలో మొక్కు తీర్చుకోవాలని బెంగళూరు నుంచి బయలు దేరి వచ్చా. ఇక్కడికి వచ్చాక బస్సుల్లేవంటున్నారు. సాధారణంగా సాయంత్రం 5.30 గంటలకు అనంతపురం నుంచి మంత్రాలయానికి బస్సు ఉంది. 4:30 గంటలకే అనంతపురం చేరుకుని బస్సుకోసం వేచిచూశా. ఎంతసేపటికీ బస్సు రాకపోవడంతో ఆర్టీసీ అధికారులను అడుగగా బస్సుల్లేవు, వెళ్లిపోండి అంటున్నారు. ఆర్టీసీ బస్సు సర్వీసులను నమ్ముకుని ఇంతదూరం వస్తే ఇలా చేయడం సరికాదు.

- రంజిత్, ప్రయాణికుడు

ప్రజలను ఇబ్బంది పెట్టరాదు



నాకు కంటి పరీక్షలతోపాటు నా మనవడిని ఆర్డీటీ స్కూల్‌లో చేర్పించేందుకు ఉదయం అనంతపురం వచ్చాము. పని ముగించుకుని పామిడికి వెళ్లేందుకు బస్టాండుకు వస్తే బస్సుల్లేవంటున్నారు. ఉన్న బస్సుల్లోనే అందరూ వెళ్లాలంటున్నారు. బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. బస్సులో ఇరుక్కుని అయినా వస్తాం, అవసరమైతే దూరప్రయాణం టికెట్ కొంటామన్నా బస్సులో ఎక్కించుకోవడం లేదు. రాజకీయ నాయకుల సభకు బస్సులను తరలించి మాలాంటి ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం అన్యాయం.

- శ్యామల, గృహిణి, పామిడి

మధ్యాహ్నం నుంచి ఎదురుచూస్తున్నా



ఆస్పత్రిలో చూపించుకునేందుకు అనంతపురం వచ్చా. పని అయిన తర్వాత తాడిపత్రికి వెళ్దామని బస్టాండుకు వస్తే బస్సుల్లేవు. సాధారణ రోజుల్లో ప్రతి అరగంటకు తాడిపత్రికి బస్సు ఉండేది. ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు ఆర్టీసీ బస్టాండుకు వచ్చా. రాత్రి 8 గంటలయినా బస్సు చిక్కలేదు. బస్సు టిక్కెట్టుకి తప్ప డబ్బులు తెచ్చుకోలేదు. ఇపుడేమో బస్సుల్లేవంటున్నారు, మేము రోడ్లమీద పడాలా..? రాజ కీయ నాయకుల సభ పేరుతో సామాన్యుల ప్రయాణానికి ఆటంకం కలిగిస్తే ఎలా..?

- వెంకటనాయుడు, తాడిపత్రి.

ఇష్టారాజ్యంగా సిద్ధం సభ ఫ్లెక్సీలు


మొక్కలు నాటాల్సిన స్థానంలో వైసీపీ జెండా కర్రలు నాటుతున్న కూలీలు


రహదారి సూచికలు, దూరాన్ని తెలిపే బోర్డులకు ఏర్పాటు చేసిన వైసీపీ ఫ్లెక్సీలు

రాప్తాడు, ఫిబ్రవరి 17: నియోజకవర్గ కేంద్రం రాప్తాడులో ఆదివారం నిర్వహించే సిద్ధం సభకు వైసీపీ నాయకులు ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రాప్తాడు సమీపంలో ఆటోనగర్ వద్ద సిద్ధం సభ ఏర్పాటు చేశారు. జాతీయరహదారిలో ప్రయాణికులకు రహదారుల సూచికలు, దూరాన్ని తెలిపే బోర్డులకు సైతం ఫ్లెక్సీలు కట్టారు. జాతీయ రహదారుల్లో సూచికల బోర్డులకు ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు కట్టరాదు. వైసీపీ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా హైవే అధికారులు పట్టించుకోలేదు. వై జంక్షన్ వద్ద కూడా ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రహదారి డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాల్సిన ప్రదేశంలో వైసీపీ జెండా కర్రలు ఏర్పాటు చేశారు. సీఎం రాక సందర్భంగా రాప్తాడు వై జంక్షన్ వద్ద డివైడర్ల మధ్య ఉన్న ముళ్ల కంపలు, వ్యర్థాలు తొలగించలేదు. కానీ జాతీయ రహదారికి పక్కన గల అన్ని దుకాణాలకు వైసీపీ జెండాలు కట్టేశారు. సిద్ధం సభ ప్రాంగణం వద్ద వివాదాస్పద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.


జాతీయ రహదారి పక్కన దుకాణాలను సైతం వదలకుండా వైసీపీ జెండాలను కట్టిన దృశ్యం

పటిష్ట బందోబస్తు

- జిల్లా ఎస్పీ అన్బురాజన్

రాప్తాడు, ఫిబ్రవరి 17: ముఖ్యమంత్రి జగన్ సిద్ధం సభలో పాల్గొనేందుకు రాప్తాడుకు వస్తున్న సందర్భంగా బందోబస్తు పకడ్బందీగా ఉండాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ సిబ్బందిని ఆదేశించారు. సీఎం పర్యటన నేపథ్యంలో బందోబస్తుకు విచ్చేసిన పోలీసు అధికారులతో ఎస్పీ రాప్తాడులో సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ హెలీప్యాడ్, సభాస్థలి, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ తదితర విధుల్లో ఏమి చేయాలో సూచించారు. సీఎం పర్యటన ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అనంతపురం, కడప, నంద్యాల జిల్లాల అదనపు ఎస్పీలు విజయ్‌భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, లక్ష్మీనారాయణరెడ్డి, కృష్ణారావు, నాగేశ్వర రావు, ప్రవీణ్‌కుమార్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

హైవేపై అన్ని వాహనాలు వెళ్లవచ్చు

అనంతపురం క్రైం: సిద్ధం బహిరంగ సభ నేపథ్యంలో... బెంగళూరు-హైదరాబాద్ నుంచి భారీ గూడ్స్ వాహనాలు మినహా.. అన్ని రకాల వాహనాలు, ప్యాసింజర్ వాహనాలు, అత్యవసర వాహనాలు యథావిధిగా హైవే-44పై వెళ్లొచ్చని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన స్పష్టం చేశారు. ప్రజలు, వాహన చోదకులు అసౌకర్యానికి గురికాకుండా ఆంక్షలు సవరించామన్నారు. పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు.

నేటి నుంచి రంగనాథుడి బ్రహ్మోత్సవాలు


ప్రత్యేక అలంకరణలో రంగనాథస్వామి

గుత్తి రూరల్, ఫిబ్రవరి 17: మండలంలోని తొండపాడు గ్రామంలో వెలిసిన బొలికొండ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 24న తెల్లవారుజామున శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి కల్యాణాన్ని నిర్వహించడానికి ఆలయ ఈఓ సన్నాహాలు చేపట్టారు. సాయంత్రం స్వామివారి రథోత్సవం నిర్వహిస్తారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు రాయలసీమ జిల్లాల నుంచే కాకుండ కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి జమ్మిచెట్టు వరకూ ఊరేగిస్తారు.

ఈ ఆలయానికి శతాబ్దాల చరిత్ర


స్వామి వారి గాలి గోపురం

బొలికొండ రంగనాథస్వామి ఆలయానికి శతాబ్దాల చరిత్ర ఉంది. విజయనగర రాజుల కాలంలో ఆలయాన్ని నిర్మించారు. ఆనాటి కట్టడం ఇప్పటికీ చెక్కు చెదరలేదు. 300 అడుగుల ఎత్తులోని కొండ అగ్రభాగాన గుహలో స్వామి వారు స్వయం ఉద్భవ శిలగా అవతరించారు. కొండపైకి భక్తులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుండటంతో మూలవిరాట్టుకు ప్రతిరూపంగా స్వామివారి విగ్రహాన్ని కొండ దిగువన ఆలయంలో ప్రతిష్ఠించారు. 1969 నుంచి దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పౌర్ణమి రోజు ఉదయం నుంచి భక్తులు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు ఆటోలు గుడి చుట్టూ తిప్పుతుంటారు. వారం రోజుల పాటు బ్రహోత్సవాలు జరుగుతాయి.

వారం రోజుల పాటు ఉత్సవాలు

వారం రోజుల పాటు జరిగే బ్రహోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమతాయని ఆలయ ఈఓ దేవదాసు తెలిపారు. ఉదయం స్వామివారి ఉత్సవమూర్తులను పెళ్లి కుమారుడి అలంకారంలో జక్కలచెరువు గ్రామం నుంచి తొండపాడులోని ఆలయానికి పల్లకీలో తెస్తారు. రాత్రి 10 గంటలకు ధ్వజారోహణ అంకురార్పణతో స్వామి వారి బ్రహోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 19న సింహ వాహనోత్సవం, 20న శేష వాహనోత్సవం 21న హనుమత్‌వాహనోత్సవం, 22న గరుడ వాహనోత్సవం 23న గజవాహనోత్సవం 24న తెల్లవారుజామున స్వామి వారి కల్యాణోత్సవం, సాయంత్రం రథోత్సవం 25న పార్వేట అశ్వవాహనము, 26న వసంతోత్సవం, హంస వాహనోత్సవం, సాయంత్రం ఊంజలసేవతో ఉత్సవాలు ముగిస్తాయని వారు తెలిపారు.

మాజీ సర్పంచ్ చెన్నకేశవులుకు పరిటాల సునీత ఘన నివాళి


చెన్నకేశవులు భౌతికాయం వద్ద నివాళులర్పిస్తున్న పరిటాల సునీత, మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీనారాయణ


నివాళులర్పిస్తున్న పెనుకొండ టీడీపీ నాయకురాలు సవితమ్మ, నాయకులు

రామగిరి, ఫిబ్రవరి 17: మండలంలోని కుంటిమద్ది పంచాయతీ శ్రీహరిపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు చెన్నకేశవులు (85)అనారోగ్యంతో శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత, పెనుకొండ టీడీపీ నాయకురాలు సవితమ్మ, టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి తదితరులు శనివారం గ్రామానికి వెళ్లి చెన్నకేశవులు భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెన్నకేశవులు సోదరుడు, మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీనారాయణ, కుటుంబసభ్యుల ను పరామర్శించారు. టీడీపీ ఆవిర్భావం నుంచి చెన్నకేశవులు చేసిన సేవలను కొనియాడారు. శ్రీహరిపురం గ్రామంలో ఆయన అంత్యక్రియలను బంధువులు, కుటుంబసభ్యులు, టీడీపీ అభిమానులు నిర్వహించారు. టీడీపీ నాయకులు రామ్మూర్తినాయుడు, కుంటిమద్ది రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ ఆశయాలకు తూట్లు పొడిచిన జగన్

మాజీ మంత్రి రఘువీరారెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

మడకశిరటౌన్, ఫిబ్రవరి 17: దివంగత రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు తూట్లు పొడిచిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి ఎద్దేవా చేశారు. నీలకంఠాపురం కోల్డ్ స్టోరేజ్ వద్ద శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మరో వారం రోజుల్లో రాజశేఖర్‌రెడ్డి మృతి చెందుతారనగా 2014 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేద్దామని తమ అందరితో ప్రమాణం చేయించారన్నారు. ఆయన మరణానంతరం ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధితోపాటు రాహుల్‌గాంధీని ప్రధానిని చేద్దామని చెప్పారన్నారు. అప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడిన వీడియో క్లిప్పింగ్‌లను విలేకరుల ఎదుట ప్రదర్శించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీద్వారా పైకొచ్చి మీరంతా మీ స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీని పొడిచి పొడిచి చంపారని విమర్శించారు. పుట్టపర్తి సాయిబాబా డబ్బులు తాను తరలించినట్లు మంత్రి పెద్దిరెడ్డి ఆరోపణలు చేయడం దారుణమన్నారు. దీనిపై ఇన్నేళ్లుగా ఎందుకు విచారణ చేయించలేదని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చెయ్యాలన్నది వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయం కానీ ఆయన ఆశయ సాధన కోసం కుమారుడిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏం చేశారో ఆదివారం జరిగే సిద్ధం సభలో ప్రజలకు చెప్పాలన్నారు. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాకు మీరు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్, తదితరులు ఉన్నారు.

కొనసాగిన ఏపీఎల్ పోటీలు


అవార్డు అందుకుంటున్న తౌహీద్అలాం

అనంతపురం క్లాక్‌టవర్, ఫిబ్రవరి 17: జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక అనంత క్రీడాగ్రామం ఆర్డీటీ స్టేడియంలో సీనియర్ ఏపీఎల్ టీ-20 ఎనిమిదవ విడత క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇందులో పుట్టపర్తి క్రికెట్ క్లబ్ జట్టుపై కదిరి, అనంతపురం మెడికల్ లెవెన్‌పై పెనుకొండ స్పార్టన్స్ జట్టు, హిందూపురంపై బెర్రీస్ క్రికెట్ క్లబ్ గుంతకల్లు, యునైటెడ్ క్రికెట్ హిందూపురం జట్టుపై స్టార్స్ గుతకల్లు జట్లు విజయం సాధించాయి. ఆల్ రౌండ్‌షోతో ఆకట్టుకున్న కదిరి ప్లేయర్ తౌహీద్ అలాంకు మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి మధు ఆచారి, కోచ్‌లు నరేష్, కుమార్, ప్రవీణ్, బొమ్మన్న, క్రీడాకారులు పాల్గొన్నారు.

'ముంటిమడుగు' ఆర్థిక సాయం

గార్లదిన్నె, ఫిబ్రవరి 17: మండలంలోని ముంటిమడుగు, జంబులదిన్నె, కల్లూరు, తిమ్మంపేట గ్రామాలకు చెందిన పలువురికి శనివారం శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి మొత్తం రూ. 40వేలు ఆర్థిక సాయం అందించాడు. జంబులదిన్నెకు చెందిన నారాయణస్వామి భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు 10వేలు, ముంటిమడుగుకు చెందిన శర్మాష్‌వలి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో వైద్యం ఖర్చులకు 10వేలు, తిమ్మంపేటకు చెందిన ఉమాదేవి కుమార్తె వివాహానికి రూ. 10 వేలు, కల్లూరుకు చెందిన ఎల్లప్ప కుమార్తె చిన్ని వివాహానికి రూ. 10 వేలు అందచేశారు.

పరామర్శ

గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామానికి చెందిన లోడుగు గాయత్రి ఆత్మహత్య చేసుకుంది. బాధిత కుటుంబాన్ని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల క్రిష్ణయ్య, మాజీ కన్వీనర్ గోరకాటి వెంకటేసు పరామర్శించారు.

ఆలయానికి దండు...

శింగనమల : మండలంలో మట్లగొంది రామయ్యతాత గుడిలో రామయ్యతాత విగ్రహ ప్రతిష్ఠకు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ. 10 వేలను శనివారం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో సుంకిరెడ్డి, నాగేంద్ర, గంగాధర్, వెంకటరమణ, నారాయణస్వామి, ఆచారి పాల్గొన్నారు.

కొండమీదరాయుడి బ్రహోత్సవాలకు శ్రీకారం



బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 17: బుక్కరాయసముద్రంలో కొండమీద రాయుడి బ్రహోత్సవాలకు శనివారం శ్రీకారం చుట్టారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక అలంకరణ, పూజలు చేపట్టారు. తొలిరోజు ఉభయదారులుగా మాజీ సర్పంచ్ రమాదేవి, భర్త నారాయణస్వామి వ్యవహరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను పల్లకీలో స్థానిక కొండ మీదరాయుడు స్వా మి దేవాలయం నుంచి దేవరకొండపైకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పుల్లన్న, కొండారెడ్డి, నారాయణస్వామి, టీడీపీ నేతలు కేశన్న, లక్ష్మినారాయణ, రవీంద్రా, ఓబులపతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు ధ్వజారోహణం.. పూలపల్లకి సేవ

బ్రహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం దేవరకొండపైన ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. రాత్రి పుష్ప పల్లకీ సేవ నిర్వహిస్తారు. అందులో భాగంగా స్వామి అమ్మవార్లను పుష్పపల్లకీలో స్థానిక కొండమీదరాయుడు స్వామి దేవాలయం వరకూ ఊరేగిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

బాలాజీ ఫార్మసీలో స్వాగతోత్సవం



విద్యార్థుల నృత్యప్రదర్శన

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 17: మండలంలోని ఆలమూ రు రోడ్డులోని బాలాజీ ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పల్లె కిశోర్, ప్రిన్సిపల్ శ్రీధర్, కోశాధికారి సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రత్యేక అధికారి శ్రీనివాసులురెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో ప్రాజెక్టుల ప్రదర్శన

అనంతపురం సెంట్రల్, ఫిబ్రవరి 17: జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగంలో విద్యార్థులు శనివారం ప్రాజెక్టుల ప్రదర్శనను నిర్వహించారు. ప్రదర్శనశాల వేదికగా విద్యార్థులు వారి ఆలోచనలకు పదునుపెట్టారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), మేక్‌స్కిల్ ఇన్నోవేషన్ హైదరాబాద్ సంయుక్తాధ్వర్యంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ మమత అధ్యక్షతన విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించారు.

పీఈటీ అభ్యర్థులకు డీఎస్సీలో అర్హత కల్పించాలి: ఏఐవైఎఫ్

అనంతపురం కల్చరల్ : పీఈటీ కోర్సు చేసిన నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయ అభ్యర్థులకు డీఎస్సీలో అర్హత కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పీఈటీ అభ్యర్థులతో కలిసి కలెక్టరేట్‌లో కలెక్టర్ గౌతమికి వినతిపత్రం అందజేశారు. నూతన విద్యావిధానం ప్రవేశపెట్టడం, గతంలో ప్రభుత్వం 100 శాతం అప్‌గ్రేడేషన్ చేయడం, ప్రస్తుత ఖాళీలు డీఎడ్ అభ్యర్థులకు మాత్రమే చూపడం తదితర కారణాల వల్ల యూజీడీపీఎడ్ (పీఈటీ) కోర్సు పూర్తిచేసిన 80 వేల మంది నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక పీఈటీని ఖచ్చితంగా నియమించాల్సిందన్నారు. కాబట్టి రానున్న నోటిఫికేషన్‌లో యూజీడీపీఎడ్ (పీఈటీ) కోర్సు అభ్యర్థులకు తగు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మోహన్‌కృష్ణ, నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయ అభ్యర్థుల జిల్లా కన్వీనర్ అనిత, కోకన్వీనర్ ఉమామహేష్, మల్లేష్, అశోక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రేపు సర్టిఫికెట్ల పరిశీలన

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 17: జిల్లా క్షయ విభాగంలో కాంట్రాక్ట్ వైద్యపోస్టులకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను సోమవారం పరిశీలిస్తున్నట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబీ దేవి, క్షయ విభాగాధిపతి అనుపమజేమ్స్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలు వెబ్‌సైట్‌లో ఉంచామని, వారు ఒరిజనల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలోని క్షయ విభాగం కార్యాలయానికి రావాలని కోరారు.

జల కమిటీలు ఏర్పాటు చేయండి

శింగనమల : గ్రామంలో జల కమిటీలు ఏర్పాటు చేయాలని, వాటి ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమని శింగనమల మాజీ వైస్ ఎంపీపీ చాకలి వెంకటేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎక్కడ గ్రా మ జల కమిటీలను ఏర్పాటు చేయలేదని, దాంతో గ్రామాల అభివృద్ధి కుంటు పడిందని అన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, వార్డు మెంబర్లు.. ఇలా తొమ్మి ది మందితో జల కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు.

స్థల వితరణ

ఆత్మకూరు : మండలంలోని పి యాలేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆరోగ్యం రెడ్డి వై కొత్తపల్లి గ్రామంలో ట్యాంకు నిర్మాణానికి శనివారం మూడు సెంట్లు స్థలాన్ని రూ. లక్షన్నరకు కొనుగోలు చేసి వితరణ చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ట్యాంకు నిర్మాణానికి స్థలం అనువుగా లేక పోవడంతో అధికారులు సూచన మేరకు అనువైన చోట స్థలాన్ని కొనుగోలు చేసి అందజేశారు.

కమీషన్ల కోసమే మరువకొమ్మ డిజైన్ మార్పు

మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి


డ్రైనేజీ సమస్యపై ఆరా తీస్తున్న ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 17: వైసీపీ పాలకులు కమీషన్ల కోసం కక్కుర్తి పడుతూ... మరువకొమ్మ కాలవ పనుల లక్ష్యానికి తూట్లు పొడిచారని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి మండిపడ్డారు. శనివారం 20వ డివిజన్ పరిధిలోని ఐరన్ బ్రిడ్జి నుంచి మరువకొమ్మ కాలువ పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరువకొమ్మ కాలవ పనుల్లో జరుగుతున్న అవకతవకలపై ప్రజలకు వివరించారు. స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ... వైసీపీ పాలనలో అనంతపురం అర్బన్‌లో చేసిందేమి లేదన్నారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి పనులే కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసీపీకి ఓటుతో బుద్ధి చెప్పి, టీడీపీని గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి రాగానే అనంతపురం అర్బన్‌లో నెలకొన్ని సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, నాయకులు తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, సాలార్ బాషా, పీఎం లక్ష్మీప్రసాద్, మారుతీ కుమార్ గౌడ్, డిస్కో బాబు, నారాయణ స్వామి యాదవ్, సుధాకర్ యాదవ్, రాజారావు, పోతుల లక్ష్మీనరసింహులు, అజీజ్, బంగి నాగ, సైపుద్దీన్, గోపాల్ గౌడ్, బాలప్ప, గుర్రం నాగభూషణం, సుధాకర్ నాయుడు, మార్కెట్ మహేష్, ముక్తియార్, గౌస్‌పీరా, మనోహర్, తెలుగు మహిళలు విజయశ్రీరెడ్డి, సంగా తేజస్విని, కృష్ణవేణి, సరళ, జానకి, సరోజమ్మ, సుజాత, వసుంధర, హసీనా, షరీనా, మణెమ్మ పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్నా... పట్టించుకోరా...?

విద్యుత్ శాఖ అధికారులపై రైతుల ఆగ్రహం

గార్లదిన్నె, ఫిబ్రవరి 17: పంటలు ఎండుతున్నా... విద్యుత్ శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని రైతులు మండిపడ్డారు. ఈ మేరకు మండలంలోని ఇల్లూరు గ్రామానికి చెందిన రైతులు సుంకన్న, రమేష్, లింగమయ్య తదితర రైతులు శనివారం కల్లూరు సబ్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఇన్‌చార్జ్ ఏఈ విజయ్‌కుమార్‌తో వారు మాట్లాడుతూ... ఇల్లూరు, కల్లూరు పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ తోటలకు విద్యుత్ సరఫరా సమయపాలన లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. లక్షలు అప్పులు చేసి పంటలను సాగుచేస్తున్నామని, అయితే పంటలు చేతికందే సమయంలో ఇష్టానుసారంగా విద్యుత్ కోతలు విధిస్తున్నారని, దీంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఇదే విషయంపై శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో రైతులందరు సబ్‌స్టేషన్ వద్దకు వచ్చామన్నారు. రాత్రి 3 గంటలు, పగలు 7 గంటలని చెప్పి ఇష్టానుసారంగా విద్యుత్ సరఫరా చేస్తే పంటలకు నీరు ఎలా పెట్టుకోవాలని ప్రశ్నించారు. ఇన్‌చార్జ్ ఏఈ మాట్లాడుతూ... ఇల్లూరుకు రాత్రి 12 గంటల నుంచి 3 వరకు, ఉదయం 6 నుంచి 10 గంటలు సమయంలో తప్పకుండా విద్యుత్ సరఫరా చేస్తామని సర్దిచెప్పడంతో రైతులు శాంతించి.. అక్కడి నుంచి వెళ్లిపోయారు.


కల్లూరులో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఇల్లూరు రైతుల నిరసన

ముఫ్తీ సల్మాన్ అజ్హరిని విడుదల చేయాలి

నగరంలో ముస్లిం మైనార్టీల ర్యాలీ

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 17 : ముఫ్తీ సల్మాన్ అజ్హరిని పోలీసు కస్టడీ నుంచి వెంటనే విడుదల చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అనంతపురం నగరంలో క్లాక్ టవర్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ముస్లిం మైనార్టీలు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మాట్లాడుతూ.. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ముస్లింలను టార్గెట్ చేసి ఎన్నోసార్లు దుర్భాషలాడారని, అలాంటి వారిని ఎందుకు విడిచి పెట్టారని ప్రశ్నించారు. ముఫ్తీ సల్మాన్ అజ్హరికి కోర్టు బెయిల్ మంజూరు చేసినా ఇంకా పోలీసు కస్టడీలోనే ఉంచడం కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడమేనన్నారు. కులమతాల పేరుతో అసాంఘిక కార్యకలా పాలను రెచ్చగొడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజించు పాలించు అన్న ధోరణిలో సాగుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలకు స్థానం కల్పిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హాఫిజ్ గౌస్‌పీర్, హాఫిజ్ గులాం రసూల్, హాజీ జాఫర్, తాజుద్దీన్, ముఫ్తీ మెహబూబ్ రజా, హాఫిజ్ నూరుల్ హక్, మౌలానా కుషాల్, ఆవాజ్ ముషిన్ పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

'అనంత'కు చేరిన జేవీవీ సైన్స్ కళాయాత్ర

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 17: జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి సైన్స్ కళాయాత్ర శనివారం సాయంత్రం అనంత పురం చేరుకుంది. ఈ సందర్భంగా కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జేవీవీ నగర గౌరవాధ్యక్షురాలు డాక్టర్ ప్రసూన అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఎస్కే యూ రిజిస్ట్రార్ ఎంవి లక్ష్మయ్య మాట్లాడారు. ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనలను ప్రోత్సహిం చేందుకు జేవీవీ చేస్తున్న కృషి అభినంద నీయమన్నారు. ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ (ఐఎంఏ) జిల్లా కార్యదర్శి డాక్టర్ అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రజలంతా శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం జేవీవీ కళాకారులు కళాప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ, జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు గేయానంద్, కేంద్ర సాహిత్య అకాడమీ సాధారణ మండలి సభ్యుడు ఆచార్య రాచ పాళెం చంద్రశేఖర్‌రెడ్డి, జేవీవీ రాష్ట్రస్థాయి సైన్స్ కళాయాత్ర కన్వీనర్లు త్రిమూర్తులు, మురళీధర్, జేవీవీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటరామిరెడ్డి, లక్ష్మినారాయణ, నగర అధ్యక్ష కార్యదర్శులు రామిరెడ్డి, వీరరాజు, నాయకులు గాంగేనాయక్, లక్ష్మినారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ అభిషేక్‌రెడ్డి

సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో అక్రమాలు..!

ఆత్మకూరు, ఫిబ్రవరి 17: మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో ప్రైవేటు వ్యక్తులు అక్రమాలకు పాల్పడుతూ అందినకాడికి దోచుకుంటున్నారని సోషల్ మీడియాలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓ ప్రజా ప్రతినిధి సోదరుడి భార్య ముందుండి ఆలయంలో అక్రమ వ్యవహారాలను నడిపిస్తున్నారనే ఆరోపణలున్నాయి. మొదట ఆర్యవైశ్యులు ఆలయ నిర్వహణను సక్రమంగా నిర్వహించే వారని, ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు వారిని వెళ్లగొట్టి.. తమ వర్గానికి చెందిన వారిని నియమించి అక్రమాలకు పాల్పడు తున్నారనే ఆరోపణలున్నాయి. ఆలయంలో గతంలో పనిచేసిన వంట మనుషులు, హమాలీలు.. అందరని తొలగించి కొత్తవారితో వ్యవహారం నడుపుతున్నారని వాపోయారు. చివరకు ఆలయానికి వచ్చే సరుకులను కూడా ముఖ్యనేత కనుసన్నుల్లో జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోని ఆలయంలో ఎలాంటి అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక

అనంతపురం క్లాక్‌టవర్, ఫిబ్రవరి 17: స్థానిక ఆర్డీటీ స్టేడియంలో వారం రోజులుగా ప్రాబబుల్స్ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు జరుగుతున్న శిక్షణా శిబిరం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర సాఫ్ట్‌బాల్ పురుషులు, మహిళల తుది జట్లను ఏపీ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర సీఈఓ వెంకటేశులు, కార్యదర్శి నాగేంద్ర ప్రకటించారు. ఈనెల 21 నుంచి బీహార్ రాష్ట్రం పాట్నాలో నిర్వహించే జూనియర్ నేషనల్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. అనంతరం ఎంపికైన క్రీడాకారులకు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి గోపాల్‌రెడ్డి, పీడీ చంద్ర, కోచ్‌లు సాయిదీక్షిత్, బద్రి నారాయణ, సింహాద్రి, మహేష్ పాల్గొన్నారు.

రఘువీరారెడ్డిని విమర్శించే స్థాయి పెద్దిరెడ్డికి లేదు

అనంతపురం న్యూటౌన్ : సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డిని విమర్శించే స్థాయి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆదిశేషారెడ్డి మండిప డ్డారు. శనివారం అరవింద నగర్‌లోని తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రఘువీరా రెడ్డిపై ఇసుక మాఫియా లీడర్ పెద్దిరెడ్డి విమర్శించడం తగదన్నారు. జగన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి రావాలని కల కంటున్నారని, అది కలగానే ఉంటుందని అన్నారు.

మేమూ సిద్ధమే..!

వైసీపీ సిద్ధం ఫ్లెక్సీలకు దీటుగా టీడీపీ, జన సైనికుల ఫ్లెక్సీలు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 17: వైసీపీ సిద్ధం సభల ఫ్లెక్సీలకు దీటుగా టీడీపీ, జనసేన శ్రేణులు మేమూ సిద్ధమే.. మేము సంసిద్ధమంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అనంతపురం నగరం కళ్యాణదుర్గం బైపాస్ లో వైసీపీ పెట్టిన సిద్ధం సభ ఫ్లెక్సీ సమీపం లోనే మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మ వరం ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఫోటోలతో పరిటాల అభిమానులు, ఆ పార్టీ శ్రేణులు మేము సంసిద్ధమంటూ ఫ్లెక్సీని పెట్టారు. అలాగే నడిమి వంక వద్ద మేమూ సిద్ధమే నంటూ జనసేన కార్యకర్తలు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.



రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే


చిన్మయ్‌నగర్‌లో టీడీపీ నాయకుల ప్రచారం

రాప్తాడు, ఫిబ్రవరి 17: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ టీడీపీ అధికారంలోకి రావాలని ఆ పార్టీ మండల కన్వీనర్ కొండప్ప తెలిపారు. మండలంలోని చిన్మయ్ నగర్‌లో శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పర శ్రీనివాసులు, సాకే జయరాముడు, స్వర్ణక్క పాల్గొన్నారు.

కమ్మభవన్‌కు గోనుగుంట్ల రూ.లక్ష విరాళం



అనంతపురం సెంట్రల్, ఫిబ్రవరి 17: నగరంలోని కమ్మభవన్‌కు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. శనివారం భవన్ కమిటీ సభ్యుడు సరిపూటి సూర్యనారాయణకు ఆ చెక్కును స్థానిక తన స్వగృహంలో అందించారు. ఆయన మాట్లాడుతూ... భవన నిర్మాణా నికి తనవంతుగా గతంలో రూ.5 లక్షలు అందజేశామని, భవనంలో మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రస్తుతం రూ.లక్ష విరాళాన్ని ఇచ్చానని అన్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 17: ప్రేమించిన అబ్బాయి పెళ్లి చేసుకోలేదని ఓ బాలిక శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.పట్టణంలోని అజయ్ ఘోష్ కాలనీకి చెందిన అనిల్‌కుమార్ అదే కాలనీకి చెందిన బాలికను ప్రేమ పేరుతో మోసం చేశాడు. అనంతరం అతను పెళ్లికి నిరాకరించడంతో తాను మోసపోయానని గ్రహించిన ఆ బాలిక నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. నాల్గవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీటెక్ విద్యార్థులే నిందితులు

నగరంలోని ఎల్‌ఐసీ కాలనీలో గత నెల 27న ఓ ఇంట్లో వృద్ధురాలు అనంతలక్ష్మి మెడలోని బంగారు చైన్‌ను లాక్కెళ్లిన కేసును వన్‌టౌన్ పోలీసులు ఛేదించారు. నగరంలోని ఎల్‌ఐసీ కాలనీలో నివాసముంటున్న అనంతలక్ష్మి పిల్లలు అమెరికాలో స్థిరపడ్డారు. అనంతలక్ష్మి ఒంటరిగా నివాసముంటోంది. ఆ వృద్ధురాలికి బంధువైన పృథ్వీరాజ్ అనే బీటెక్ విద్యార్థి ఆమె మెడలోని బంగారు చైన్‌ను దొంగలించేందుకు తన స్నేహితులైన సోమశేఖర్‌నాయుడు, లోకేష్‌కుమార్‌రెడ్డిలతో కలిసి పతకం పన్నాడు. అందులో భాగంగా జనవరి 27న ఉదయం పార్శిల్ వచ్చిందంటూ ఇంటికి వెళ్లారు. అమాంతం ఆమె మెడలోని బంగారు చైన్‌ను లాక్కొని ఉడాయించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న వన్‌టౌన్ పోలీసులు కేసును దర్యాప్తు చేసి నిందితులను శనివారం అరెస్టు చేశారు.

అరటి తోట దగ్ధం

నార్పల, ఫిబ్రవరి 17: మండలంలోని బొందలవాడలో శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి అరటి తోట దగ్ధమైంది. గ్రామానికి చెందిన రైతు చంద్రమోహన్ తనకున్న నాలుగు ఎకరాల్లో అరటి పంటలు సాగు చేశాడు. అరటి చెట్టుపై భాగం ఉన్న విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగులుకొని అరటి చెట్లపై నిప్పులు పడ్డాయి. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి అరటి చెట్లు, డ్రిప్పు పరికరాలపై పడి పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ.6 లక్షలకు పైగా పంట నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపారు. రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు.


నిరసన తెలుపుతున్న నాయకులు

నిన్ను నమ్మలేం జగన్.. గో బ్యాక్...!

అనంతపురం విద్య, ఫిబ్రవరి 17: 'నిరుద్యోగులకు అన్యాయం చేసిన నిన్ను నమ్మలేం.. రాప్తాడుకు రావొద్దు జగన్.. గో బ్యాక్' అని టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నాయకులు నినదించారు. నగరంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శనివారం నిరసన తెలిపారు. తెలుగు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటప్ప, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బండి పరశురాం, జిల్లా అధ్యక్షులు గుత్తా ధనుంజయ, రాష్ట్ర నాయకులు లక్ష్మీనరసింహ ఈ సందర్భంగా మాట్లాడారు. అబద్ధాల ముఖ్యమంత్రి జగన్, సిద్ధం అంటూ ఆదివారం రాప్తాడు వస్తున్నారని, గతంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండ్, మెగా డీఎస్సీ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, మద్యపాన నిషేధం.. ఇలా అనేక హామీలు ఇచ్చి మోసగించారని అన్నారు. మరోసారి అధికారంలోకి రావడానికి 'సిద్ధం' పేరుతో అబద్ధపు హామీలు ఇచ్చేందుకు వస్తున్నారని విమర్శించారు.

ముందస్తు అరెస్టులు.. నోటీసులు

అనంతపురంరూరల్, ఫిబ్రవరి 17: రాప్తాడులో ఆదివారం సీఎం జగన్ సిద్ధం బహిరంగ సభ నేపథ్యంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జునకు కందుకూరులో పోలీసులు శనివారం ముందస్తు అరెస్టు నోటీసులు ఇచ్చారు.

శింగనమల: ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్, నాయకులు మధుయాదవ్, నేసే మధును పోలీసులు శనివారం ముందస్తు అరెస్టు చేసి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

జేఎన్‌టీయులో కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 17: సాధారణ ఎన్నికల నేపథ్యంలో జేఎన్‌టీయూలో కౌంటింగ్ కేంద్రాలు, ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్‌రూములను కలెక్టరు గౌతమి, ఎస్పీ అన్బురాజన్, జేసీ కేతన్‌గార్గ్ శనివారం పరిశీలించారు. ఇతర ఏర్పాట్లపై ఆరాతీశారు. ఆయా కేంద్రాల్లో ఎన్నికల నిబంధనలకు లోబడి అవసరమైన అన్నిరకాల సౌకర్యాలు, వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. జేఎన్‌టీయులోకి బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు సమస్య తెత్తకుండా, పార్కింగ్, బ్యారికేడ్లు జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకూ జేఎన్‌టీయులో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీకి కలెక్టరు సూచించారు. నోటిఫికేషన్ వచ్చేలోగా ఏర్పాట్లను త్వరగా పూర్తీ చేయాలన్నారు. వారి వెంట నగరపాలక కమిషనర్ మేఘ స్వరూప్, డీఆర్‌ఓ రామక్రిష్ణారెడ్డి, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, ఆర్‌అండ్‌బీఎస్ఈ ఓబులరెడ్డి, కలెక్టరేట్ కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవీంద్ర ఉన్నారు.

ఆత్మకూరు వాసికి ఈసీ కౌన్సిల్ గ్లోబల్ అవార్డు


సుబ్బర హరి

ఆత్మకూరు ఫిబ్రవరి 17: మండల కేంద్రానికి చెందిన సుబ్బర హరి ఈసీ కౌన్సిల్ గ్లోబల్ అవార్డు- 2023 అందుకున్నారు. ఇతను బెంగళూరులో ఆర్కిటెక్ట్ కంపెనీ సీఈఓగా ఉంటూ యువతకు శిక్షణ ఇవ్వడంతో పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు సృష్టించారు. సైబర్ సెక్యూరిటీ ట్రైనర్‌గానూ సేవలు అందిస్తున్నారు. 146 దేశాల్లో ఐటీ రంగంలో సేవలు

వైసీపీ సిద్ధం సభకు ఆర్టీఏ సేవలు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 17: వైసీపీ సిద్ధం సభకు అనంతపురం ఆర్టీఏ అధికారుల సేవలను వినియోగించారు. ఆర్టీఏ అధికారులు దగ్గరుండి సిద్ధం సభకు వాహనాలు సిద్ధం చేసి పంపడం గమనార్హం. రాప్తాడులో ఆదివారం వైసీపీ నిర్వహించిన సిద్ధం బహిరంగ సభకు అనంత జిల్లా వ్యాప్తంగా 524, సత్యసాయి జిల్లా నుంచి 790 ప్రైవేటు, స్కూల్ బస్సులను ఆర్టీఏ అధికారులు సిద్ధం చేసి పంపారు. శనివారం సాయంత్రం అనంతపురం ఆర్టీఏ ఆఫీస్‌తో పాటు అనంత ఉమ్మడి జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోని ఆర్టీఏ ఆఫీస్‌ల వద్దకు ఆయా పరిధిలోని ప్రైవేటు, స్కూల్ బస్సులను రప్పించారు. ఆయా వాహనాల వివరాలను నమోదు చేసుకొని బస్సులకు సిద్ధం స్టిక్కర్లు అతికించి... కేటాయించిన ప్రాంతాలకు ఆ వాహనాలను పంపించారు. అక్కడి నుంచి ప్రజలను వాహనాల్లో ఎక్కించుకొని సిద్ధం


అనంతపురం ఆర్టీఓ కార్యాలయంలో సిద్ధంగా ఉంచిన స్కూలు బస్సులు

అనంతకు ఏం చేశావని వస్తున్నావ్ జగన్?

గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్‌మొద్దీన్



అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 17: అనంతకు ఏం చేశావని ఇక్కడికి సిద్ధం పేరుతో వస్తున్నావని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్‌మొద్దీన్ సీఎం జగన్‌ను నిలదీశారు. శనివారం అనంత పురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ... సీఎం జగన్ జిల్లాకొచ్చిన ప్రతి సారి హామీలు ఇవ్వడం తప్పా ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిన జగన్‌కు రాబోవు ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారన్నారు.

అలరించిన సంగీత విభావరి

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 17: స్థానిక హౌసింగ్‌బోర్డులోని రాజీవ్ చిల్డ్రన్స్ పార్కులో ఘంటసాల మండపం వద్ద శనివారం సాయంత్రం నిర్వహించిన సంగీత విభావరి అలరించింది. మొదట జిల్లా స్పెషల్ జుడీషియల్ జడ్జి శివశంకర్ దంపతులు ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ... ఘంటసాల వెంకటేశ్వ రరావు భౌతికంగా దూరమై అర్ధశతాబ్దం గడుస్తున్నప్పటికీ నేటికీ పాటల రూపంలో ఆయన మన మధ్య చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం నిర్వహించిన సంగీత విభావరిలో గాయనీ గాయకులు ఘంటసాల పాటలు ఆలపించారు. కార్యక్రమంలో పాతపాటల ప్రేమికుల సమూహం ప్రతినిధులు జీవి రామయ్య, ఓబులదాస్, వీఎస్ మూర్తి, గాయనీగాయకులు అఖిల, దుర్గాప్రసాద్, రవీందర్, నాగేశ్వరరావు, శ్రీమయి, సుధ, లక్ష్మయ్య పాల్గొన్నారు.


జడ్జి శివశంకర్ దంపతులను సన్మానిస్తున్న నిర్వాహకులు

జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపుదాం

టీడీపీ ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు



కరపత్రాలను పంచుతున్న ఉమామహేశ్వరనాయుడు

బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 17: రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు ఎక్కువైపోతున్న నేపథ్యంలో 420 జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపుదామని టీడీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జి మాదినేని ఉమామహేశ్వరనాయుడు అన్నారు. శనివారం మండల పరిధిలో బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ నిర్వహించారు. గ్రామస్థులు ఆయనకు అపూర్వస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదికలో మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల పాలనలో దోపిడీ అక్రమాలు, అవినీతి, దౌర్జన్యాలు కనిపిస్తున్నాయే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని అందరూ చీదరించుకుంటున్నారన్నారు. టీడీపీ విజయానికి కృషి చేయాలన్నారు. సీయంగా చంద్రబాబు నాయుడును గెలిపించుకుందామంటూ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కురుగౌడ, తెలుగు యువత అధ్యక్షుడు నీలాస్వామి, పార్లమెంట్ కార్యదర్శి దలారి సత్యప్ప, క్లస్టర్ ఇన్‌చార్జిలు ఓబుళేసు నాగరాజు పాల్గొన్నారు.

ఐదేళ్లలో అభివృద్ధి ఏదీ..?

బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీలో ఎమ్మెల్యే కేశవ్

విడపనకల్లు, ఫిబ్రవరి 17: ఐదేళ్లల్లో రాష్ట్రంలో అభివృద్ధి ఏం జరిగిందని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. ఇది చేతకాని ప్రభుత్వమని దుయ్యబట్టారు. శనివారం మండలంలోని గడేకల్లు గ్రామంలో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గడేకల్లు గ్రామంలో రహదారి పనులు నిలిచిపోయినా కనీసం పట్టించుకోలేదన్నారు. కనీసం తాగునీరు కూడా ఇవ్వలేకపోతున్నారన్నారు. ఈ చేతగాని ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యలు అన్ని పరిష్కరిస్తామన్నారు.

కేశవ్ సమక్షంలో పలువురు టీడీపీలో చేరిక

గడేకల్లు గ్రామానికి చెందిన షానుబాషా, గొరువ మల్లిరెడ్డి కుటుంబాలుతో పాటు పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. వైసీపీ పాలనలో ఎటువంటి అభివృద్ధి లేదని వారు పేర్కొన్నారు. అభివృద్ధికిపాటుపడే టీడీపీలో చేరుతున్నట్లు వివరించారు. వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి కేశవ్ ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బీడీ చిన్న మారయ్య, మాజీ ఎంపీపీ ప్రతాప్‌నాయుడు, భీమలింగప్ప, ముండ్లూరు శ్రీనివాసులు, శ్రీనివాసులు చౌదరి, రామాంజినేయులు, తిమ్మరాజు, తిప్పరెడ్డి, జనార్ధననాయుడు, దేవేంద్ర, జనసేన నాయకులు గోపాల్ పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని మరుట్ల 1వకాలనీ, గొట్కూరు గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలో పయ్యావుల శ్రీనివాసులు సమక్షంలో గొట్కూరు గ్రామానికి చెందిన దళితులు దండు సుబ్బరాయుడు, నరేష్, సుబ్బరాయుడు, కదిరప్ప, ఓబులపతి, సురేష్, ఎర్రిస్వామి, మరుట్ల 1వ కాలనీకి చెందిన బెస్త ఎర్రిస్వామి, బెస్త కిష్టయ్య తదితరులు పార్టీలో చేరడంతో వారికి పయ్యావుల శ్రీనివాసులు కండువాలు కప్పారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



టీడీపీలో చేరిన వారితో పయ్యావుల శ్రీనివాసులు

కాలవ ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలో పాల్గొన్న కాలవ శ్రీనివాసులు కుటుంబం

డీ.హీరేహాళ్, ఫిబ్రవరి 17: మురడి ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు కుటుంబసమేతంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయమే కుటుంబసమేతంగా ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలను స్వామివారికి చేశారు. అనంతరం ఆలయ అర్చకులు రామాంజినేయులు, పవన్‌స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు. మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, మాజీ ఎంపీపీ క్లస్టర్ ఇన్‌చార్జి కాదలూరు మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ గంగాధర, మల్లికార్జున, మాజీ సర్పంచ్ రామాంజినేయులు, వెంకటరెడ్డి, చన్నవీర, పరమేశ్వర తదితరులు మాజీ మంత్రి కాలవ వెంట ఉన్నారు.

పెద్దిరెడ్డీ.. నోరు అదుపులో పెట్టుకో

పీసీసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి



మాట్లాడుతున్న రాంభూపాల్ రెడ్డి

కళ్యాణదుర్గంరూరల్, ఫిబ్రవరి 17: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని పీసీసీ సహాయ కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలయర్రిస్వామి ఇంటి ఆవరణంలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి, సీడబ్ల్యూసీ మెంబర్ రఘువీరారెడ్డిపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. పీసీసీ బాధ్యతలు షర్మిలారెడ్డి స్వీకరించినప్పటి నుంచి వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అందుకోసమే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెయ్యని అవినీతి పని అంటూ లేదని ఎర్రచందనం, ఇసుక మాఫియా, భూగర్భ ఖనిజాలను ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా ఆయన అవినీతి బండారం వుందన్నారు. రఘువీరారెడ్డిపై చేసిన వ్యాఖ్యలను నిరూపించే దమ్ము ధైర్యం వుందా అని ప్రశ్నించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని వైసీపీకి పరువు 70 రోజులు మాత్రమే మిగిలి వుందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాల యర్రిస్వామి, ఉద్దీప్ సింహా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలి

విద్యార్థులకు డీఆర్ఎం వినీత్ సింగ్ సూచన



మాట్లాడుతున్న డీఆర్ఎం వినీత్‌సింగ్

గుంతకల్లు, ఫిబ్రవరి 17: పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని ఉత్తీర్ణతను సాధించాలని డీఆర్ఎం వినీత్‌సింగ్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఉన్నత పాఠశాలలో వార్షిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఆర్ఎం మాట్లాడుతూ హైస్కూల్ విద్యార్థులు ఆడుతూపాడుతూనే బాధ్యతగా విద్యను అభ్యసించాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ హైస్కూల్ జీవితం ఒక మధురానుభూతిని మిగులుస్తుందన్నారు. సమావేశంలో క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సీనియర్ డీపీఓ ఎస్‌జే చౌహాన్, హెచ్ఎం మధుసూదన్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేమకల్లు అంజన్నకు విశేష పూజలు



బొమ్మనహాళ్, ఫిబ్రవరి 17: మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి వారికి మాఘమాసం సందర్భంగా శనివారం విశేషపూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్‌చార్యులు, సంతోష్‌కుమార్‌చార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, నిర్మాల్య విసర్జన, విష్ణుపారాయణం, అష్టోత్తర నిర్వహించి పుష్పలంకరణ చేసి నైవేద్యం సమర్పించిన అనంతరం మహామంగళహారతి ఇచ్చారు. మాఘమాసం సందర్భంగా భక్తులకు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయసన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఎస్టీయూ కమిటీ ఎన్నిక

పామిడి, ఫిబ్రవరి 17: పట్టణంలోని నాగిరెడ్డి ప్రాథమిక పాఠశాలలో శనివారం ఎస్టీయూ మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు నాగభూషణ ఒక ప్రకటనలో తెలిపారు. మండల గౌరవ అధ్యక్షుడిగా కుళ్లాయప్ప, మండల అధ్యక్షుడిగా శింగనమల రామాంజనేయులు, మండల ఉపాధ్యక్షుడిగా సీ రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, అదనపు ప్రధాన కార్యదర్శులు అగులూరప్ప, శ్రీనివాసులు, కమిటీ సభ్యులుగా కే రామాంజనేయులు, ఆర్ విజయభాస్కర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏ, ఏపీజీఎల్ఐ, పీఎఫ్, సరండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని నూతన కమిటీ పేర్కొంది.

అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి



మహిళలతో జేసీపీఆర్

పెద్దపప్పూరు, ఫిబ్రవరి 17: సంపద సృష్టించాలన్న, అభివృద్ధి సాధించాలన్న కేవలం ఒక్క టీడీపీతోనే సాధ్యమని తాడిపత్రి టీడీపీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలో ఆయన చేపట్టిన యువచైతన్య బస్సు యాత్ర శనివారం దేవుని ఉప్పలపాడు, రెడ్డిపల్లి, చిన్నయక్కలూరు, పెద్దయక్కలూరు, శింగనగుట్టపల్లి, తబ్జుల, చాగల్లు గ్రామాల్లో కొనసాగింది. ఆయా గ్రామాల ప్రజలు జేసీ ప్రభాకర్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబునాయుడును మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జేసీపీఆర్ వెంట జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు తాతిరెడ్డి లోకనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ గుర్తిరఘునాయుడు, హరినాథ్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బీసీ రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి, వెంకటశివారెడ్డి, మండల క్లస్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, టీడీపీ సర్పంచు శంకర్, నల్లప్ప, ప్రతాప్‌రెడ్డి, నాగరాజు, రంగస్వామి, కార్యకర్తలు, జనసైనికులు, అభిమానులు ఉన్నారు.



కళ్యాణదుర్గంలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట సంఘాల నిరసన



గుంతకల్లులో ర్యాలీ నిర్వహిస్తూ...

వైసీపీ ప్రభుత్వానికి కాలం చెల్లింది

ఏపీ జేఏసీ... నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

కళ్యాణదుర్గంరూరల్, ఫిబ్రవరి 17: ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన వైసీపీ ప్రభుత్వానికి కాలం చెల్లిందని ఏపీ జేఏసీ నాయకులు మండిపడ్డారు. శనివారం ఏపీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జక్కుల మాధవ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంబేడ్కర్ విగ్రహానికి ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా అనేక సమస్యలు సృష్టించిందన్నారు. 12వ పీఆర్సీ బకాయి వున్న టీఏ, డీఏలు, 30 శాతం ఐఆర్‌లు వెంటనే అమలు చేయాలన్నారు. ఉద్యోగులు దాచుకున్న డబ్బు దాదాపు రూ. 32 వేల కోట్లను వైసీపీ ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు. దశల వారీగా ఉద్యమాలు, నిరసనలు చేసిన వైసీపీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. డిమాండ్లను నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈశ్వరయ్య, ఏపీటీఎఫ్ ఉపాధ్యక్షుడు వెంకటేశులు, ఏపీ ఎన్జీవో సభ్యులు చెన్నారెడ్డి, రమణ, అనంతలక్ష్మీ, అచ్చమ్మ, చల్లా కిషోర్ చౌదరి, మహేష్, తిప్పేస్వామి, చెన్నకేశవులు, రవి, హరి పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: డిమాండ్ల సాధన కోసం ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు శనివారం కొనసాగాయి. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 12వ పీఆర్సీలో మధ్యంతర భృతి 30శాతం తక్షణమే చెల్లించాలన్నారు. ప్రతి నెలా 1వతేదీ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండు కొత్త డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. 27న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గుత్తి: పెండింగ్‌లో ఉన్న డీఏలు, 11వ పీఆర్సీ బకాయిలను చెల్లించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ ఐక్య కార్యాచరణ సమితి నాయకులు శనివారం ధర్నా చేశారు. తహసీల్దారు కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో ఆ సమితి అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, షెక్షావలి మాట్లాడుతూ 75 సంవత్సరాలు నిండిన పెన్షనర్లకు అదనంగా 15శాతం చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న 11వ పీఆర్సీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమితి సభ్యులు ఎల్లప్ప, వెంకటరామిరెడ్డి, రామచంద్ర, నాగరాజు, చంద్రశేఖర్, చాంద్‌బాష, రంగయ్య పాల్గొన్నారు.

రాయదుర్గం: ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ ఎన్జీఓ ఉపాధ్యక్షుడు హనుమాన్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఏపీజేఏసీ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు ఐకమత్యంగా ఉండి సమస్యలను నెరవేర్చుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని మధ్యంతర భృతి ప్రకటించాలని, నూతన డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఉపాధ్యాయ అప్రెంటీస్ పీరియడ్‌ను తొలగించాలని, రెండు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, డీఏ అరియర్స్‌ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. 27న చలో విజయవాడను పెద్ద ఎత్తున ఉద్యోగులు కార్మిక నాయకులు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ తరపున టీ రామాంజినేయులు, మున్సిపల్ ఉద్యోగులు సంఘం తరపున ఈశ్వర్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం తరపున లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని వెంటనే విడుదల చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఆ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పొట్టిశ్రీరాముల విగ్రహం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో తమ సత్తా చూపుతామన్నారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షురాలు సంపూర్ణ, కార్యదర్శి రామాంజినేయులు, లక్ష్మీప్రసాద్, రహంతుల్లా, నటరాజ్, ఏఎల్ఎన్ గౌడ్, చలపతి, మల్లికార్జున, ఎర్రిస్వామి, మురళి, కృష్ణ, నరసయ్య పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

రాయదుర్గం, ఫిబ్రవరి 17: మండలంలోని చదం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవాన్ని హెచ్ఎం హేమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలంరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గద్దిరాళ్ల తిమ్మప్ప స్వామి కల్యాణోత్సవం

గుత్తిరూరల్, ఫిబ్రవరి 17: మండలంలోని బసినేపల్లి గ్రామంలో శనివారం ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత గద్దిరాళ్ల తిమ్మప్పస్వామి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామున స్వామి వారికి అర్చకులు రవిప్రకాష్, సుధీంద్రనాథ్ పంచామృతాభిషేకం చేశారు. వివిధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. 10 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత తిమ్మప్ప స్వామికి కల్యాణం నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను పల్లకిలో ఊరేగించారు.

సిద్ధం సభకు తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టివేత

విడపనకల్లు, ఫిబ్రవరి 17: మండలంలోని హావళిగి సరిహద్దు చెక్ పోస్టు వద్ద 400 కర్ణాటక మద్యం పాకెట్లను ఎక్సైజ్ పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. హావళిగి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కర్ణాటక నుంచి ద్విచక్ర వాహనంపై దాదాపుగా 400 టెట్రా పాకెట్లను తరలిస్తు పట్టుబడ్డారు. ఎల్లప్పతోపాటు మరోవ్యక్తి కర్ణాటక మద్యం తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డారు. విషయం తెలుసుకున్న వైసీపీ నేతలు రంగంలోకి దిగి సిద్ధం సభకు తరలిస్తున్నామని కేసు లేకుండా ఇద్దర్నీ వదిలేయాలని పోలీసులపై ఒత్తిడి పెంచారు. విషయం బయటికి పొక్కడంతో ఒకరిని వదిలేసి ఎల్లప్పపై మాత్రమే కేసును నమోదు చేసి 90 పాకెట్లను మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు చూపించి చేతులు దులుపుకున్నారు.

ముఖ్యమంత్రి సభకు వెళ్లకుండా నోటీసు

పుట్లూరు, ఫిబ్రవరి17: రాప్తాడులో నిర్వహించే సిద్ధం సభకు వెళ్లకూడదని సీపీఐ నాయకులకు పోలీసులు శనివారం నోటీసు లు అందించారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రా మాంజనేయులుతోపాటు సీపీఎం, సీపీఐ నాయకులకు నోటీసు లు అందించారు. ఉద్యమ నాయకులను ముందస్తుగానే అడ్డగించే విషయంలో పెట్టిన శ్రద్ధ రైతులు, కార్మికుల బాగు పట్ల కాసింతైనా చూపించాలని హితవు పలికారు.

పెద్దవడుగూరు: రాప్తాడులో జరగనున్న సిద్ధం సభను దృష్టిలో ఉంచుకొని మండలంలోని రైతుసంఘం నాయకులకు శనివారం పోలీసులు ముందస్తు నోటీసులు అందించారు. నోటీసులు అందుకున్న వారిలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి తదితరులు ఉన్నారు.

వాటర్‌స్కీంల తనిఖీ

యల్లనూరు, ఫిబ్రవరి 17: మండలంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న నీటి పథకాలను శనివారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేశారు. పైపులైన్ ఓవర్ హెడ్ ట్యాంకులు, మోటార్లను పరిశీలించారు. పైపుల నాణ్యత, ట్యాంకుల నుంచి నీరు వెళుతోందా లేదా అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తనిఖీల్లో క్వాలిటీ కంట్రోల్ అధికారులు శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు. వీరివెంట ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ గంగాధర్, పుట్లూరు జేఈ రామలింగారెడ్డి, మండల జేఈ సుప్రజ ఉన్నారు.

వైభవంగా పల్లకి సేవ



ఉత్సవమూర్తిని పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు

ఉరవకొండ, ఫిబ్రవరి 17: మండల పరిధిలోని పెన్న హోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం పల్లకీ సేవ వైభవంగా సాగింది. ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్వామి వారిని పట్టువస్త్రాలతో అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. మేళతాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరేగించారు.

వైభవంగా పర్వతప్ప స్వామి రథోత్సవం

మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో శనివారం ఉదయం పర్వతప్పస్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూలవిరాట్‌కు అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని రథంపై కొలువుదీర్చి రథోత్సవాన్ని నిర్వహించారు. రథోత్సవానికి పరిసర ప్రాంతాల గ్రామాల నుంచి కాకుండా కర్ణాటక నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి: జేసీ

ఉరవకొండ: ఎన్నికల నియమావళిని పాటించాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. పట్టణంలోని దేవాంగ కల్యాణ మండపంలో శనివారం ఈవీఎంలపై నోడల్ అధికారులు, సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నోడల్ అధికారులు, సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు వారికి కేటాయించిన విధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నిబంధనలు అనుసరించి పనిచేయాలని సూచించారు. ఎన్నికల కోసం అన్ని విధాల సన్నద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు శ్రీనివాసులు, దస్తగిరి, మహమ్మద్ రఫీ, హరినాథ్, రత్నరాధిక పాల్గొన్నారు.

సాదాసీదాగా సాగిన మండల సభ

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో ఎంపీపీ భవానీ అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. సమావేశం ప్రారంభంలో మండలంలోని విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వేళాపాళా లేకుండా కరెంటు కోతలు విధిస్తున్నారని, ఏఈ సైతం అందుబాటులో లేరన్నారు. వారికి నోటీసులు అందించి చర్యలు చేపడతామని ఎంపీడీఓ గౌరీదేవి అన్నారు. కలుగోడులో శుద్ధిజలాల ప్లాంట్ సక్రమంగా నిర్వహించడం లేదని, నీటిని సక్రమంగా శుద్ధిచేయడం లేదని ఎంపీటీసీ ఓబుళకాంతమ్మ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా సచివాలయ ఇంజనీర్ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించింది. విచారించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ హామీ ఇచ్చారు.

నేడు ఉచితకంటి వైద్యశిబిరం

యాడికి, ఫిబ్రవరి 17: మే ఐహెల్ప్‌యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం యాడికిలోని వివేకానంద హైస్కూల్‌లో ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శాంతిరాం హాస్పిటల్ వైద్యులు శిబిరానికి వచ్చి కంటిపరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైన వారిని ఆపరేషన్లు చేస్తారన్నారు. శిబిరానికి వచ్చేవారు ఆధార్, ఆరోగ్యశ్రీకార్డులు తీసుకురావాలని సూచించారు.

'కరువు రైతులను ఆదుకోవాలి'

ఉరవకొండ, ఫిబ్రవరి 17: కరువు రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కరువుచాయలు ఉన్నా రైతాంగాన్ని ఆదుకునే దిశగా ప్రయత్నించకపోవడం దారుణమన్నారు. కరువు సహాయకచర్యలు వెంటనే చేపట్టాలన్నారు.

నేషనల్ క్యాంప్‌నకు విద్యార్థులు

గుంతకల్లుటౌన్, ఫిబ్రవరి 17: పట్టణంలోని ఎస్కేపీ డిగ్రీ కళాశాలలోని ఎన్‌సీసీ విద్యార్థులు నేషనల్ క్యాంప్‌నకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య శనివారం తెలిపారు. కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎస్ విశ్వనాథ్, టీ స్మైలి కర్ణాటక రాష్ట్రం బెళగావిలో ఈనెల 20 నుంచి 26 వరకు జరిగే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌నకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ నారాయణ, అధ్యాపకులు అభినందించారు.

రెండు ఇసుక ట్రాక్టర్‌ల సీజ్

రాయదుర్గం, ఫిబ్రవరి 17: వేదావతి హగరి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శనివారం రాయదుర్గం పోలీసులు అదుపులో తీసుకుని ఒక్కో ట్రాక్టర్‌కు రూ. 10 వేలు జరిమానా విధించారు. ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేసినందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు.

గడ్డివామి దగ్ధం

కణేకల్లు, ఫిబ్రవరి 17: మండలంలోని మాల్యాం గ్రామంలో శనివారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో వరిగడ్డివాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన కురుబ రామచంద్ర దాదాపు రూ. లక్ష విలువ చేసే వరిగడ్డిని నిల్వ ఉంచగా దానిపై ప్రమాదవశాత్తు మంటలు పడడంతో దగ్ధమైంది. స్థానికులు ఉరవకొండ ఫైర్‌ఆఫీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలు ఆర్పారు.

గుండెపోటుతో ప్రయాణికుడి మృతి



మనోజ్‌సింగ్

గుత్తి, ఫిబ్రవరి 17: రైలులో ప్రయాణిస్తూ మధ్యప్రదేశ్‌కు చెందిన మనోజ్‌సింగ్(44) గుండెపోటుతో శనివారం మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మధ్యప్రదేశ్‌కు చెందిన మనోజ్‌సింగ్ తన కుటుంబసభ్యులతో లక్నో నుంచి యశ్వంత్‌పూర్‌కు వెళ్లే 22684 ఎక్స్‌ప్రెస్ రైలులో పుట్టపర్తికి ప్రయాణిస్తున్నాడు. గుత్తి సమీపంలో రాగానే మనోజ్‌సింగ్‌కు గుండెపోటు రావడంతో ఆయన కుటుంబసభ్యులు రైల్వే అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. హుటాహుటిన స్టేషన్‌కు చేరుకున్న వైద్యులు మనోసింగ్‌ను పరిక్షించారు. అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా మృతదేహాన్ని మధ్యప్రదేశ్‌లోని ముబూర్‌కు తరలించేందుకు రూ. 70 వేల ఆర్థిక సాయాన్ని రైల్వే ఉద్యోగులు, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఎంప్లాయీస్ అందజేశారు. సీడబ్ల్యూఐ శశిధర్, స్టేషన్‌మేనేజర్ సురేష్‌బాబు, ఉద్యోగులు మురళి, పీఎస్ మీనా, పుష్పమర్, రామాంజినేయులుకు మనోజ్‌సింగ్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

టీచర్ కొట్టడంతో విద్యార్థి తలకు గాయం

డీ.హీరేహాళ్, ఫిబ్రవరి 17: విద్యార్థి అల్లరి చేస్తున్నాడన్న కారణంగా ఉపాధ్యాయురాలు కొట్టడంతో విద్యార్థికి గాయమైంది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓబుళాపురం గ్రామానికి చెందిన ఓ విద్యార్థి పదవ తరగతి చదువుతున్నాడు. చదువుపై శ్రద్ధ చూపకపోవడంతోపాటు అల్లరి చేస్తున్నాడని మందలించే క్రమంలో అదే పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయురాలు ఆ విద్యార్థిని కొట్టింది. దీంతో ఆ విద్యార్థి తలకు గాయమైంది. క్రమశిక్షణ నేపథ్యంలో మందలిస్తుండగా జరిగిన సంఘటన అని ఆ విద్యార్థి కుటుంబసభ్యులకు తెలుపగా వారి ఆ పిల్లాడిని ఇంటికి తీసుకువెళ్లారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 17: పట్టణ సమీపంలోని పాత బాయ్స్‌హైస్కూల్ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై శనివారం గుర్తుతెలియని వ్యక్తి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్ఐ నాగప్ప తెలిపారు. 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు ఉంటుందన్నారు. తెల్ల షర్టు, లుంగీ ధరించాడని, ఆచూకీ తెలిసిన వారు 9441445354 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

ఉరివేసుకుని...

కళ్యాణదుర్గంరూరల్: మండల పరిధిలోని వర్లి గ్రామంలో హరిజన రామాంజినేయులు (55) మద్యానికి బానిసై ఉరివేసుకున్నాడు. మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని భార్యతో తరచుగా గొడవపడేవాడు. శనివారం మందు తాగడానికి డబ్బులు ఇవ్వలేదనే నెపంతో ఊరి బయట ఉన్న చెట్టుకు తన లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్‌షాక్‌తో ఒకరు మృతి

రాయదుర్గం: మండలంలోని మెచ్చిరి గ్రామంలో గోవిందు(40) శనివారం విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. కర్ణాటకలోని సిద్ధరాంపురం గ్రామానికి చెందిన గోవిందు శనివారం ఉదయం భవన నిర్మాణ పనులకు మెచ్చిరి గ్రామానికి వచ్చాడు. భవనానికి సంబంధించి రాడ్ వెల్డింగ్ చేస్తుండగా సమీపంలో ఉన్న విద్యుత్‌తీగలకు ఐరన్‌రాడ్ తగిలింది. వెంటనే షాక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. చికిత్స నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.